నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
బుధవారం | అక్టోబర్ 30, 2024 | www.navatelangana.com

దేవరకొండ ఆర్డీఓగా రమణారెడ్డి



నవతెలంగాణ -దేవరకొండ

దేవరకొండ ఆర్డీఓ గా ఎస్. రమణారెడ్డి మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఆర్డీఓ శ్రీరాములు గోదావరిఖని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో రమణారెడ్డి హైదరాబాద్ హెడ్ ఆఫీస్ నుంచి బదిలీ అయ్యారు.

మట్టిరోడ్డు అన్నదే లేకుండా ..
ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ రహదారులు

- రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- రూ.38 కోట్లతో నిర్మించనున్న మూడు డబుల్ రోడ్లు, హై లెవెల్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో ఎక్కడ మట్టిరోడ్డు అన్నదే లేకుండా ఆర్ అండ్‌బీ, పంచాయతీరాజ్ రహదారులు నిర్మిస్తామని రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కనగల్ మండలం పగిడిమర్రి గ్రామం సమీపంలోని సోమన్న వాగు వద్ద రూ.38 కోట్లతో నిర్మించనున్న మూడు డబుల్ రోడ్లు, హై లెవెల్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రహదారుల అభివృద్ధిలో భాగంగా రూ. 30 వేల కోట్లతో రీజినల్ రింగ్ రోడ్డును నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రత్యేకించి నల్గొండ జిల్లాలో ఆర్ అండ్‌బీ రహదారులకు రూ.600 కోట్లు మంజూరు చేసినట్టు తెలిపారు. శ్రీశైలం-దేవరకొండ రహదారి అటవీ ప్రాంతంలో ఉన్నప్పటికీ అభివృద్ధి చేస్తున్నామని ,కనగల్ జంక్షన్‌ను రూ.8 కోట్లతో వెడల్పు చేయనున్నట్టు తెలిపారు. అంతేకాక అక్కడ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ధర్వేశిపురం రోడ్డు వెడల్పు చేసి నాలుగు నెలల్లో పనులు పూర్తి చేయనున్నామని, అలాగే తిప్పర్తి జంక్షన్ ను రూ.9 కోట్లతో వెడల్పు చేసే పనులు ప్రారంభించినట్టు తెలిపారు. ఇటీవల మిర్యాలగూడలో 147 కోట్లతో ఆర్‌అండ్‌బీ రహదారి పనులు ప్రారంభించినట్టు వెల్లడించారు. రూ.38 కోట్లతో చేపట్టిన కొత్తపల్లి- పగిడిమర్రి, పగిడిమర్రి- మదనపురం ,పగిడిమర్రి- కుదవన్ పూర్ రోడ్లతోపాటు, పగిడిమర్రి అంతారం డబుల్ రోడ్డు పనులు బుధవారం నుండి ప్రారంభం చేసి పది నెలల్లో బ్రిడ్జితో సహా పూర్తి చేస్తామని చెప్పారు. చెక్ డ్యామ్ సైతం నిర్మిస్తున్నామని, దీనివల్ల భూగర్భ జలాలు పెరిగి రైతులకు మేలు కలుగుతుందన్నారు.రాష్ట్రంలో ఎక్కడ మట్టి రోడ్డు లేకుండా గ్రామాల నుండి మండల కేంద్రానికి,మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి సుమారు 12 వేల కిలోమీటర్ల మేర ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపినట్లు తెలిపారు. రోడ్లు, లిఫ్ట్ ఇరిగేషన్లు ,కాలువలు పూర్తి చేస్తే రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ప్రభుత్వం ద్వారా రూ.100 కోట్లు మంజూరు చేయించి వారం రోజుల నుండి బ్రాహ్మణవెల్లెంల లిఫ్ట్ పనులు నడుస్తున్నాయన్నారు. మూడు నెలల్లో లక్ష ఎకరాలకు సాగు నీరు ఇవ్వనున్నామని చెప్పారు. అదేవిధంగా ఎస్ఎల్బీసీ సొరంగం బడ్జెట్‌ను 4600 కోట్లకు పెంచి అమెరికా నుండి ఇంజన్ బేరింగ్‌ని తెప్పించి రెండు నెలల్లో పనులు ప్రారంభించనున్నామని తెలిపారు. దీపావళి తర్వాత ఇల్లు లేని నిరుపేదలకు అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 చొప్పున ఇల్లు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టనున్నామని తెలిపారు.

నవంబర్ లో ముఖ్యమంత్రి రాక

నవంబర్ నెలలో నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల తో పాటు, బ్రాహ్మణ వెల్లెములను రాష్ట్ర ముఖ్యమంత్రి ద్వారా ప్రారంభించే ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరు ఎన్ని మాట్లాడినా మూసీ నది శుద్ధీకరణ చేస్తామని అన్నారు. అనంతరం మంత్రి నల్గొండ- ముషంపల్లి ఆర్ అండ్ బి రహదారి నుండి ఐత వారి గూడెం వరకు 95 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు .ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ,ఆర్ అండ్ బీ ఎస్ ఈ సత్యనారాయణ రెడ్డి, డీఈ గణేష్ , ఆర్డీఓ అశోక్ రెడ్డి, మాజీ సర్పంచులు జగాల్ రెడ్డి, నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్తుల హర్షం.. కృతజ్ఞత తో మంత్రి కాలు మొక్కిన మాజీ సర్పంచ్.

సోమన్న వాగుపై 10 గ్రామాల ప్రజలు వంద సంవత్సరాల నుంచి ఇబ్బందులు పడుతున్నామని. సోమన్న వాగు వద్ద రూ.38 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న మూడు డబుల్ రోడ్లు, హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణంతో వంద సంవత్సరాల కష్టాలు తీరుతాయని ఆ గ్రామస్తులు సభలో హర్షం వ్యక్తం చేశారు. దశాబ్దాల కాలంనాటి సమస్యను పరిష్కరించినందుకు ఆ గ్రామ మాజీ సర్పంచ్ నర్సిరెడ్డి సభా వేదికపై మంత్రి కాళ్లు మొక్కి కృతజ్ఞతలు తెలిపారు.

దేశంలో శవాలు పీక్కుతినే రాజ్యం

- ప్రభుత్వాల వ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాలు
- ప్రజల గొంతుకగా కమ్యూనిజం
- సీపీఐ(ఎం) మిర్యాలగూడ మండల మహాసభలో జూలకంటి



నవతెలంగాణ -మిర్యాలగూడ

దేశంలో శవాలను పీక్కు తినే రాజ్యం ఏలుతుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలంలోని యాద్గార్ పల్లి గ్రామంలో గొర్ల ఇంద్రారెడ్డి నగర్‌లో ఆ పార్టీ మండల 8వ మహాసభ పొదిల శ్రీనివాస్, సైదమ్మ, కందుకూరి రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. అంతకుముందు సీనియర్ నాయకులు పగిడోజు రామ్మూర్తి పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో శవాలను పీక్కుతినే పరిస్థితిలు వచ్చాయంటే ప్రభుత్వాల పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. దేశంలో దుర్మార్గ, రాక్షస సాగుతుందని ప్రజల సంపదను కార్పొరేట్ సమస్యలకు అప్పనంగా అప్పజెప్తున్నాడని విమర్శించారు. దేశంలో రూ.కోటీ 85 లక్షల కోట్ల అప్పు ఉందని రాష్ట్రంలో 7.50 లక్షల కోట్లు అయిందని వీటన్నిటిని పరిగణలోకి తీసుకుంటే ప్రతి మనిషి పై మూడు లక్షల అప్పు ఉన్నదని చెప్పారు. అందరికీ ఉచిత విద్య, వైద్యం, ఉపాధి ఉంటానికి, ఇల్లు కనీస అవసరాలు కల్పించాల్సిన అవసరం ప్రభుత్వాలపై ఉందన్నారు. దేశ ప్రజల సంపదను బడాబాబులకు అప్పజెప్పిన మోడీ ప్రభుత్వం పై దేశద్రోహం కేసు పెట్టాలని కోరారు. ప్రజల గొంతుకగా కమ్యూనిజం నిలబడుతుందని, ఆ సైన్యం ఆశయం కమ్యూనిస్టులకే ఉందన్నారు. బీజేపీ మోడీ వ్యతిరేకంగా భవిష్యత్తులో ప్రజా పోరాటాల నిర్వహించాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలలు పూర్తికావచ్చిందన్నారు. ఇప్పటివరకు ఇచ్చిన హామీల అమలు చేయడం లేదని విమర్శించారు. హామీల అమలు కోసం నిధుల కొరత చూపడం సరి కాదన్నారు. హామీలు ఇచ్చేటప్పుడు ఎన్నికల ముందు రాష్ట్ర ఖజానా పరిస్థితి తెలియదా అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ప్రజల కష్టాలు తీర్చాలని డిమాండ్ చేశారు. గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం బలమైన ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎర్రజెండా సత్తా చాటాలని కోరారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పోరాటాల గడ్డగా పేరుందిన నల్గొండ జిల్లాకు పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. పార్టీ విధానాలు సిద్ధాంతాలను ప్రజలకు తీసుకెళ్లి రాజకీయంగా చైతన్య పరచాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. గ్రామస్థాయిలో ప్రజా పోరాటాలు బలబడినప్పుడే పార్టీ బలోపేతం అవుతుందని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సాధించడం లేదని భవిష్యత్తులో బలమైన పోరాటాలు చేస్తామని చెప్పారు. అనంతరం నివేదిక సమర్పించగా సభ్యులు ఆమోదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, నూకల జగదీశ్ చంద్ర,రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగా రెడ్డి, ఆయూబ్, చౌగాని సీతారాములు, వినోద్ నాయక్, ఎండి అంజాద్,సీనియర్ నాయకులు పగిదోజు రామ్మూర్తి, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధనా, గోవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- విద్యుత్ చార్జీల పెంపు తిరస్కరణ బీఆర్ఎస్ విజయం
- ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఆచరణలో అమలుకు నోచుకోని హామీలిచ్చి అధికారులు వచ్చాక హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యిందని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి ఆరోపించారు. మంగళవారం సాయంత్రం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకుందని ఇప్పుడు అధికారులు వచ్చాక హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. ముఖ్యమంత్రి తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. హైడ్రా తొందర పాటు చర్య అని అన్నారు.ఈ విషయంలో పేద ప్రజల ఇళ్లను కూల్చి వేసిన ప్రభుత్వం పెద్దలకు, రాజకీయ నాయకులకు వెసులుబాటు ఇవ్వటం సరి కాదన్నారు. పలుకుబడిన వారికి మినహాయింపు ఇవ్వడం కోర్టుకు వెళ్లేందుకు అవకాశం కల్పించడం వివక్షకు అద్దం పడుతుందన్నారు. శాంతి భద్రతలను కాపాడాల్సిన పోలీసులే రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో వచ్చిందన్నారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఒకసారి కూడా విద్యుత్ చార్జీలు పెంచేందుకు ఆలోచన చేయలేదని గుర్తు చేశారు అధికారంలోకి వచ్చిన పది నెలలలోనే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచేందుకు ప్రయత్నం చేసిందని, బీఆర్ఎస్ మాజీ మంత్రులు, ప్రజా ప్రతినిధులు అనేకమార్లు విద్యుత్ నియంత్రణ మండలి కలిసి చార్జీలు పెంచవద్దని సూచించడంతో పాటు అభిప్రాయాలు చెప్పడం వల్ల నియంత్రణ మండలి తిరస్కరణ చేసినట్టు చెప్పారు. విద్యుత్ నియంత్రణ మండలి వాటిని తిరస్కరించడం బీఆర్ఎస్ విజయమన్నారు.

డిండి ఎత్తిపోతల డీపీఆర్‌ను ఆమోదించాలి

- పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



నవతెలంగాణ -దేవరకొండ

దేవరకొండ మునుగోడు నియోజకవర్గాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను వెంటనే ఆమోదించి సాగునీరు అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డిరాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం ఆ పార్టీ చందంపేట మండల ఆరవ మహాసభ మండలంలోని గాగిల్లాపురంలో ఇంజమూరు రాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016లో జీవో ఎంఎస్ నెంబర్ 107 ద్వారా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకానికి రోజుకు అర టీఎంసీ చొప్పున 60 రోజులలో, 30 టీఎంసీల కృష్ణా జలాలతో జిల్లాలోని సింగరాజుపల్లి ,గొట్టిముక్కుల ,చింతపల్లి ,లక్ష్మణాపురం ,శివన్న గూడెం రిజర్వాయర్లు నింపి సాగునీరు అందించాలని రిజర్వాయర్లకు సంబంధించిన పనులు కొంతమేరకు మేరకు చేపట్టిందన్నారు. డీపీఆర్ ఆమోదించకపోవడం వల్ల పనులు ముందుకు సాగడంలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఆమోదించి పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాసి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని కోరారు. గత ప్రభుత్వం మాదిరిగా ఈ ప్రభుత్వం ప్రాజెక్ట్ రిజర్వాయర్ పనులు నిధుల కేటాయింపు విషయములో నిర్లక్ష్యం చేస్తే ప్రజల నుండి తిరుగుబాటు ఎదుర్కొవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. అనంతరం 12 మందితో మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా మాసారం సీనయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్, మండల కార్యదర్శి మాసారం సీనయ్య , మాసారం పెద్దయ్య, ఈశ్వరయ్య, ఇంజమూరు కాశయ్య, మాసారం లక్ష్మయ్య. కే .పాండయ్య, మాతంగి లక్ష్మయ్య, వేముల పద్మ ,మాసారం కృష్ణమ్మ అలివేలు, పుష్పమ్మ, ఇంజమూరు వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సర్వేను పగడ్బందీగా నిర్వహించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి



నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

నల్గొండ జిల్లాలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం ఉదయాదిత్య భవన్లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్లకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ శిక్షణ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు అన్ని అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని విషయాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని, ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే శిక్షణలోనే నివృత్తి చేసుకోవాలని, శిక్షణలో నేర్చుకున్న విషయాలను మండల స్థాయిలో ఎన్యుమరేటర్లకు తెలియజేయాలని చెప్పారు. జిల్లాలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా చేపట్టాలన్నారు. సర్వే పారదర్శకంగా ఉండాలని, సర్వే విషయాలను గోప్యంగా ఉంచాలని, ఎలాంటి తప్పులు లేకుండా సర్వే పక్కాగా చేయాలని, ఏ ఒక్క విషయం లో పొరపాటు జరగకుండా అన్ని వివరాలు సేకరించాలని తెలిపారు. వివరాల సేకరణ అనంతరం డేటా ఎంట్రీ సైతం పక్కాగా నిర్వహించాలని చెప్పారు. సర్వే సందర్భంగా అన్ని వివరాలను ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, సిపిఓ వెంకటేశ్వర్లు, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, ఇతర అధికారులు, మాస్టర్ ట్రైనర్లు, తదితరులు పాల్గొన్నారు.

అమెరికా సామ్రాజ్యవాద
నిరంకుశ .నిర్బంధ విధానాలను ఖండిద్దాం

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి



నవతెలంగాణ-క్లాక్ టవర్

అమెరికా సామ్రాజ్యవాద నిరంకుశ నిర్బంధ విధానాలను ఖండిస్తూ, క్యూబా ప్రజలకు అండగా నిలబడదామని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు మంగళవారం స్థానిక సుభాష్ విగ్రహం దగ్గర నుండి సంఘీభావ ర్యాలీ నిర్వహించి ప్ల కార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ 31 ఏండ్ల నుండి క్యూబాకు వ్యతిరేకంగా అమెరికా విధించిన ఆర్థిక వాణిజ్య ,ఆర్థిక దిగ్బంధనానికి ముగింపు పలకాలని అత్యధిక మెజారిటీతో తీర్మానం ఆమోదించడం జరిగిందని తెలిపారు. అమెరికా సామ్రాజ్యవాద పెత్తనం మూలంగా క్యూబా అనేక రకాలుగా ఇబ్బందులను ఎదుర్కొంటుందని తెలిపారు. ఆయుధాలను అమ్ముకోవడానికి దేశాల మధ్య చిచ్చు పెడుతూ యుద్ధ వాతావరణం కల్పిస్తుందన్నారు. క్యూబా మీద అమెరికా ఆంక్షలు విధించడం ద్వారా ప్రస్తుతం ఉన్న వ్యవసాయ యంత్రాల నిర్వహణకు అవసరమైన ఇంధనం నూనెలు ,లూబ్రికేంట్ల కొరత ,ఎరువులు ,పురుగు మందుల కొరత టన్నులకొద్దీ ఉత్పత్తులను శీతలీకరించే సామర్థ్యం కోల్పోవడం వంటి కారణాల వల్ల ఆహార ఉత్పత్తి తగ్గిందన్నారు. సాగులో లేని భూమిని ఉత్పత్తికి ఉపయోగించేందుకు వాడే ముడి పదార్థాలు లేక ఇతర ఉత్పత్తులు నిలిచిపోయాయి క్యూబా నేడు అతిపెద్ద ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కొంటుందన్నారు. దాదాపు మొత్తం ద్వీపంలోని 11 మిలియన్ల జనాభాలో 10 మిలియన్ల ప్రజలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయిందన్నారు. అమెరికా ఈ దిగ్బంధనం ప్రధాన లక్ష్యం ఆకలితో క్యూబా జనాభా మరణిస్తే ప్రజలు వారి అధికారాలకు వ్యతిరేకంగా తిరగబడతారని దుష్టపన్నాగం పన్నిన అమెరికా ఆశలు అడియాశలు చేస్తూ క్యూబా ప్రజలు ప్రజలు తట్టుకొని అమెరికాకు వ్యతిరేకంగా నికరంగా నిలబడరన్నారు. అమెరికా సామ్రాజ్యవాద నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ కార్మిక వర్గం క్యూబాకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, సలివోజు సైదాచారి, పోలే సత్యనారాయణ, కత్తుల యాదయ్య, కోట్ల అశోక్ రెడ్డి, కందుల అశోక్, నోముల యాదయ్య, వేముల వెంకన్న, శంకర్, కొత్త అశోక్ ,బొల్లు రవీందర్, ఆవుల గిరి, బొడ్డుపల్లి సైదులు నిరసనమెట్ల వెంకన్న, నరసింహ చంద్రం యాదయ్య సర్వయ్య పాల్గొన్నారు.

దీపావళి తర్వాత నకిరేకల్‌లో సీసీఐ కేంద్రం ప్రారంభం

- 12 శాతం లోపు తేమ ఉన్న పత్తిని మాత్రమే తీసుకురండి
- వరంగల్ డీడీఎం పద్మావతి



నవతెలంగాణ -నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో దీపావళి తర్వాత సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ అధికారి పద్మావతి తెలిపారు.సీసీఐ కొనుగోలు కేంద్రాలకు రైతులు 12 శాతం లోపు తేమ ఉన్న పత్తిని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. మంగళవారం పట్టణంలోని నిమ్మ మార్కెట్ యార్డును, మార్కెట్ అధికారి కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. రికార్డుల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ఆమె నిమ్మ మార్కెట్ యార్డులో పరిశుభ్రత లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీసీఐ 12 శాతం లోపు ఉన్న పత్తిని మాత్రమే కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు ఆరబెట్టి తేమశాతం తక్కువ ఉన్న పత్తిని మాత్రమే కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. నిమ్మ మార్కెట్ యార్డు కు వచ్చే లోడులను అధికారులు నిష్పక్షపాతంగా నమోదు చేయడం లేదని, నకిరేకల్ నుండి నిమ్మ ఎగుమతులు ఢిల్లీ తదితర ప్రాంతాలకు వెళ్తున్నందున రైతులు ఆయా మార్కెట్లలో ఉన్న ధరలకు సంబంధించిన డిజిటల్ బోర్డులను ఏర్పాటు చేయాలని కోరుతున్నారని విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆ విషయం తన దృష్టికి రాలేదన్నారు. ఒకవేళ రైతులు కోరితే సాధ్యాసాధ్యాలను పరిశీలించి ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆమె వెంట జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయాదేవి, మార్కెట్ కార్యదర్శి శ్రీనాథ్, మార్కెట్ సిబ్బంది ఉన్నారు.

పాఠశాలల తనిఖీ

నవతెలంగాణ -చిట్యాల

మండలంలోని వనిపాకల, ముత్యాలమ్మ గూడెం వెంకటాపురం గ్రామాల మండల ప్రాథమిక పాఠశాల తోపాటు, పట్టణం లోని ఉర్దూ మీడియం పాఠశాలను మంగళవారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు గోగికార్ మాధవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో నిర్వహిస్తున్న స్కూల్ రికార్డులను పరిశీలించారు .అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు.విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా ప్రగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా ప్రగతికి పాటుపడాలని, వసతుల కల్పనలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని అన్నారు .ఈ కార్యక్రమాలలో మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కౌసల్య ,అరుణకుమారి, జి సతీష్ ,జుబిన్ సుల్తానా, సిఆర్పి ప్రవళిక, తదితరులు పాల్గొన్నారు.

చండూర్ ఇన్‌చార్జి ఆర్డీఓగా శ్రీదేవి



నవతెలంగాణ - చండూరు

చండూర్ ఇన్‌చార్జి ఆర్డీఓగా వి. శ్రీదేవి. మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. నల్లగొండ ప్రత్యేక భూ పరిపాలన కలెక్టర్ వద్ద పనిచేస్తున్న వి.శ్రీదేవిని చండూర్ ఇన్‌చార్జి ఆర్డీఓ గా నియమించారు. ఇక్కడ పని చేసిన డి.సుబ్రహ్మణ్యం వనపర్తి ఆర్డీఓగా బదిలీ పై వెళ్లారు.

గీత కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ- చిట్యాల

మండల పరిధిలోని ఊరుమడ్ల గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు పాలకూరి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం గ్రామానికి చెందిన గౌడ సంఘం ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.21,200 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాల నాగరాజ్, ఉయ్యాల పెద్ద వెంకటయ్య,ఉయ్యాల లింగస్వామి, ఉయ్యాల నరసింహ,సుంకరి నరసింహ,మాదగోని వెంకటేష్, నరసింహ, వంశీ పాల్గొన్నారు.

డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ- కొండమల్లేపల్లి



పీఏపల్లి మండలం పోల్కంపల్లి గ్రామానికి చెందిన బోదాస్ శ్రీనివాస్ తుఫాన్ వాహనం డ్రైవర్ ఈనెల 19వ తేదీన గుండె నొప్పితో మృతి చెందడంతో శ్రీనివాస్ కుటుంబం బీద కుటుంబం కావడంతో కొండమల్లేపల్లి మండల తుఫాన్ వాహనాల యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం మృతుడు శ్రీనివాస్ నివాసం నందు భార్య పిల్లలకు రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు. శ్రీనివాస్ మృతి చెందడంతో వారి కుటుంబం వీధి బారిన పడే ప్రమాదం ఉందని వారికి ఇద్దరు ఆడపిల్లలు, ఒక బాబు ఉన్నారని ఎవరైనా దాతలు ఉంటే పెద్ద మనసు చేసుకొని ముందుకు వచ్చి శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయాలని కోరారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో సోమ బిక్షపతి, ఏరుకొండ సైదులు, ఆర్. శంకర్, ఆర్. బాల్ సింగ్, ఆర్. రాము, గంజి మల్లేష్, కురాకుల ఈదయ్య ,బోడ రమేష్, పులికుంట్ల కిరణ్ కుమార్ రెడ్డి, తుఫాన్ యూనియన్ సభ్యులు, డ్రైవర్లు తదితరులు ఉన్నారు.

స్కాలర్ షిప్ ,ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి

- ఇంటర్ పరీక్షల ఫీజుల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్



నల్గొండ కలెక్టరేట్

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

పెండింగ్ లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ కంభం పాటి శంకర్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్ లో ఫీజు దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దీక్షను ప్రారంభించి వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు 8300 కోట్ల విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందని విమర్శించారు. విద్యా సంవత్సరం అయిపోయి పై చదువులకు పోవాలంటే స్కాలర్‌షిప్ రాలేదని, ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామంటూ కొన్ని ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు విద్యార్థులను ఇబ్బందులు గురిచేస్తున్నాయన్నారు.. విద్యార్థులు పట్ల రాష్ట్ర ప్రభుత్వం కపట ప్రేమ చూపిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం మాడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకపక్క రాష్ట్రంలో స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ రాక పేద మధ్యతరగతి విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతుంటే ములిగే నక్క మీద తాటి పండు పడ్డట్టు ఇంటర్మీడియట్ విద్యార్థుల పరీక్ష ఫీజులను 100 శాతం పెంచుతూ పేద, మధ్యతరగతి విద్యార్థులను చదువును దూరం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుందనీ ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు, గురుకులాల, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్, కాస్మెటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ దీక్ష కార్యక్రమం లో ఆ సంఘంజిల్లా ఆఫీసు బేరర్స్ బుడిగ వేంకటేష్, కోరే రమేష్ ముస్కు రవీందర్, జగదీష్, చందు, మధు స్పందన , సిరివెన్నెల, చరణ్ కిరణ్, నవదీప్, ఇద్ది రాములు, రాకేష్, వర్షిత్, కార్తిక్, అంజి తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ

మిర్యాలగూడలో... అర్ధనగ్న ప్రదర్శన

మిర్యాలగూడ : స్కాలర్‌షిప్ బిక్ష కాదని విద్యార్థుల హక్కు అని, పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్ ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట మోకాళ్లపై అర్ధనగ్న ప్రదర్శన, ధర్నా చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ మాట్లాడుతూ దేశంలో పేద విద్యార్థులకు కించ పురుగుల అన్నంతోనే భోజనం పెడుతున్నారని ఇంత దుర్మార్గ పాలన ఎక్కడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 8,000 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి న్యూమన్ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న, నాయకులు సూర్య వెంకటేష్, సర్దార్, జగన్, జగదీష్, చంద్రబోస్, లెనిన్, మని, సంపత్, కళ్యాణ్‌పాల్గొన్నారు.

నియోజకవర్గంలో లోఓల్టేజీ సమస్య రావొద్దు

- ఎమ్మెల్యే బాలునాయక్

నవతెలంగాణ- దేవరకొండ

నియోజకవర్గంలో లోఓల్టేజీ సమస్యలు తలేత్తకూడదని, తీగలకు అల్లుకున్న చెట్లను వెంటనే తొలగించాలని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే నివాసంలో నియోజకవర్గ విద్యుత్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. విద్యుత్తు అధికారులు, సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించాలని లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు33 కె.వి లైన్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. అత్యవసర పనులకు మొదటి ప్రాధాన్యత నివ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో డి ఈ విద్య సాగర్, ఏ డి ఈ సైదులు, సాగర్ రెడ్డి, ఏఈలు మురళీ కృష్ణ, రాజేష్, కావ్య, వినోద్, సాయి ప్రకాష్, దేవోజీ, అస్లం తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలి



- ఇన్‌చార్జి తహసీల్దార్ లాలునాయక్

నవతెలంగాణ-పెన్ పహాడ్

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు ఏర్పాటు చేయాలని ఇన్‌చార్జి తహసీల్దార్ లాలునాయక్ అన్నారు. సెర్ప్ ఆధ్వర్యంలో అనాజీపురం సన్న, దొడ్డు వడ్లు, సింగారెడ్డి పాలెం, మహ్మదాపురం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల కమిటి సభ్యులు, ట్యాబ్ ఆపరేటర్లతో మండల కేంద్రంలోని సెర్ప్ కార్యాలయంలో ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లాడుతు కొనుగోలు కేంద్రాలలో రైతులు వడ్లు వేసినప్పుడు సీరియల్ రిజిస్టర్ తప్పకుండ రాయాలని, రైతులకు ఇలాంటి ఇబ్బంది లేకుండా కాంటాలు వేసి, తొందరగా దిగుమతి అయ్యేటట్లు చూడాలని, కేంద్రంలో మౌలిక వసతులు కల్పించాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం డి అజయ్ నాయక్, ఏఈఓలు, సంధ్య, మురళి, రాకేష్, ఇంచార్జ్ సీసీ షేక్ ఆశ, ట్యాబ్ ఆపరేటర్ స్వరూప, వివోఏలు ధనలక్ష్మి విజయ, నిర్వాహకులు అన్నమేరి, శైలజ, ఇందిరమ్మ, సుశీల, చంద్రకళ, లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

క్రిబ్‌కో ఆర్‌జీబీ మెంబర్‌గా బజ్జూర్ రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-చిలుకూరు



మండలంలోని బేతవోలు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ బజ్జూరి రవీందర్ రెడ్డి క్రిబ్కో ఆర్ జి బి మెంబర్గా ఎన్నికైనట్లు మంగళవారం విలేకరులకు తెలిపిన వివరాల ప్రకారం రాష్ట్ర సహకార సంఘం మెంబర్గా తనను ఎన్నిక చేసిన కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి సహకారం మరువలేనన్నారు తనపై నమ్మకంతో బాధ్యతను అప్పగించినందుకు తగు న్యాయం చేస్తానని తెలిపారు అనంతరం బేతవల సహకార సంఘం కమిటీ సభ్యులు సిబ్బంది తదితరులు అభినందించారు తమ సహకార సంఘాన్ని గతంలో ఉన్న పూర్వ వైభవాన్ని తీసుకొస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు సంఘములోని సభ్యులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా కొనసాగిస్తానన్నారు

మిల్లర్లపై చర్యలకు సిద్ధం..!



- కేటాయించిన సీఎంఆర్ ధాన్యాన్ని కచ్చితంగా దించుకోవలసిందే
- ధాన్యం లోడులు దించుకోని రైస్ మిల్లర్లపై చర్యలు
- షోకాజ్ నోటీసులిచ్చి సీజ్ చేసే యోచన
- విధివిదానాలు రూపొందించిన పౌరసరఫరాల శాఖ
- మిల్లింగ్ చార్జీలు పెంచాలని రాష్ట్ర రైస్‌మిల్ అసోసియేషన్ వినతులు

నవతెలంగాణ-హుజూర్ నగర్

వర్షాకాలం సీజన్లో రైసు మిల్లులకు కేటాయించిన సీఎంఆర్ కస్టమ్ ధాన్యాన్ని కచ్చితంగా సంబంధిత మిల్లర్లు దించుకోవలసిందేనని ప్రభుత్వం స్పష్టం చేసింది. దీనికి సంబంధించిన విధివిధానాలను ఇప్పటికే పౌరసరఫరాల శాఖ రూపొందించింది. రెండు మూడు రోజుల్లో ఉత్తర్వులను జారీ చేయనున్నట్లు సమాచారం. కొనుగోలు కేంద్రాల నుండి పంపే సీఎంఆర్ ధాన్యం దించుకోని రైస్ మిల్లులపై మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవడానికి సివిల్ సప్లై అధికారులు సిద్ధమవుతున్నారు. ధాన్యం తీసుకోకపోతే ఆ మిల్లులకు షో కాజు నోటీసులు ఇచ్చి రైస్ మిల్లులు సీజ్ చేయటానికి అధికారులు సిద్ధమవుతున్నారు. ప్రతి రైస్ మిల్లర్ సీఎంఆర్‌లో పాల్గొనేలా మిల్లుల్లో కనీసం 45 నుండి 50 శాతం ప్రభుత్వ ధాన్యం ఉండేలా 2023 నవంబర్లో జీవో 25 విడుదలైంది. దాన్ని ఈ సీజన్లో అమలు చేయడనికి పౌరసరఫరాల శాఖ అధికారులు సిద్ధమవుతున్నారు. ప్రతి రైస్ మిల్లరు కనీసం 50శాతం ప్రభుత్వ ధాన్యం తీసుకోవాలి. రైస్ మిల్లులో రెండు రకాల రిజిస్టర్‌లను ఉంచి ధాన్యం దిగుమతులను నమోదు చేయాలని అధికారులు స్పష్టం చేశారు. ఒకటి ఏ రిజిస్టర్లో ప్రభుత్వ ధాన్యానికి సంబంధించిన వివరాలు బి రిజిస్టర్ ప్రయివేటుగా కొన్న ధాన్యానికి సంబంధించిన వివరాలను రైస్ మిల్లర్స్ నమోదు చేయాలి. ఈ నిబంధనలు పాటించకపోతే చర్యలు ఉంటాయని పౌరసరఫరాల శాఖ అధికారులు తెలియజేశారు. మూడు రోజుల క్రితం జరిగిన సమావేశంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ చౌహన్ రైస్ మిల్లర్లకు తెలియజేసినట్లు తెలిసింది. ఈ నిబంధనను విధి విధానాల్లో చేరుస్తున్నట్లు తెలిసింది. రైస్ మిల్లర్ సీఎంఆర్ చరిత్రను బట్టి మూడు రకాల బ్యాంకు గ్యారంటీ నిబంధనలు అమలు చేయనున్నారు. బకాయిలేని రైసు మిల్లులకు దాదాపు 10శాతం బకాయిబడి తీర్చిన వారికి 20 శాతం బకాయిలు తీర్చి పెనాల్టీ కట్టిన వారికి 25 శాతం బ్యాంకు గ్యారంటీని ప్రతిపాదించినట్లు తెలిసింది.

డీఫాల్ట్ రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపులు లేనట్లే ..

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సీఎంఆర్ ధాన్యం కేటాయింపులు జరుగుతున్న రైస్ మిల్లులు 196 వరకు ఉన్నాయి. ప్రతి సీజన్లో ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం ఈ మిల్లులకు కేటాయించి వారి నుంచి బియ్యం తీసుకుంటుంది. సీఎంఆర్ బియ్యం ఇవ్వటంలో కొంతకాలం నుంచి మిల్లర్లు వారి ఇష్టానుసారంగా ప్రవర్తించడంతో ప్రభుత్వానికి ఆర్థికపరంగా నష్టం జరగడమే కాకుండా ఇబ్బందులు జరుగుతున్నాయి. కోట్ల విలువ చేసే బియ్యం సంవత్సరాల తరబడి రైసు మిల్లర్స్ వద్ద ఉండిపోవడంతో పౌరసరఫరాల శాఖ అప్పుల ఊబిలో కూరుకుపోయింది. దీని నుండి బయటపడటానికి ప్రభుత్వం అనేక దిద్దుబాటు చర్యలను చేపట్టింది. కొంతమేరకు విజయం సాధించింది. గతంలో కొంత ధాన్యాన్ని వేలం వేసి అమ్మకాలు చేసిన సంగతి తెలిసిందే దాని విషయంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వీటన్నింటినీ పరిగణలోకి తీసుకొని ఈసారి ధాన్యం కేటాయింపులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్ణయించింది. ఇక్కడ సీఎంఆర్ ధాన్యం తీసుకున్న రైస్ మిల్లర్లను ఒకర్ని తప్పు పట్టాల్సిన అవసరం ఉంది. ఒక సీజన్లో సీఎంఆర్ ధాన్యం బకాయి ఉన్న రైస్ మిల్లులకు మరో సీజన్లో సివిల్ సప్లై అధికారులు ధాన్యాన్ని ఏ విధంగా కేటాయించారు. ఏ నిబంధనను పాటించి రెండు మూడు సీజన్లో ధాన్యం బకాయి ఉన్న మిల్లర్లకు తిరిగి ధాన్యం కేటాయించారు ? అధికారులు ఆత్మ విమర్శ చేసుకోవలసిన అవసరం ఉంది.

అధికారుల్లోనూ కష్టం మిల్లింగ్ ధాన్యం తీసుకున్న రైస్ మిల్లర్ల ఆలోచన విధానంలో మార్పు రావాలి. కఠినమైన నిబంధనలను రూపొందించి ఏ సీజను కస్టమ్ మిల్లింగ్ బియ్యాన్ని అదే సీజన్లో అధికారులు చిత్తశుద్ధితో తీసుకొని గోడౌన్స్ కు తరలించాలి గోడౌన్స్ కాళీ లేవనే సాకుతో సివిల్ సప్లై అధికారులు సీఎంఆర్ బియ్యం సకాలంలో తీసుకోకపోయినట్లయితే గతంలో ఉన్న పరిస్థితిలో తిరిగి పునరావృతం అయ్యే అవకాశాలు ఉన్నాయి. సీజన్ల వారీగా సీఎంఆర్ బియ్యం అంచనా వేసి గోడౌన్స్‌ను సకాలంలో తీసుకోవాలి ఆ బాధ్యత సివిల్ సప్లై అధికారులదే. రాష్ట్రంలో ప్రస్తుతం 3,368 రైస్ మిల్లులు ఉండగా ఒక సీజన్ సీఎంఆర్ బియ్యం ఇవ్వని రైస్ మిల్లులు 791, రెండో సీజన్లో బకాయిదారులు 292, మూడో సీజన్లో ఇవ్వనివారు 74 సీజన్లో బకాయిదారులు 20 మంది, మొత్తం బకాయి ఉన్న మిల్లర్లు 1177 ఉన్నాయి.

ప్రభుత్వం బకాయిపడిన రైస్ మిల్లర్ల నుండి సీఎంఆర్ వసూలుకు ఒక నిర్దిష్టమైన ప్రణాళిక రూపొందించి చర్యలు తీసుకోకపోయినట్లయితే ఆర్థికంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున నష్టపోయే పరిస్థితి ఉన్నది. బకాయి పడ్డ రైస్ మిల్లర్స్ మాత్రం ఆర్థికంగా లాభపడుతుండగా ప్రభుత్వం మాత్రం పెద్ద ఎత్తున కోట్ల రూపాయల్లో నష్టాన్ని చవిచూడాల్సి వస్తుంది. మొత్తం రాష్ట్రవ్యాప్తంగా రైస్ మిల్లర్ల నుండి నుండి సుమారు 11 వేల కోట్ల విలువైన బియ్యం రావాల్సి ఉందని సమాచారం. ప్రభుత్వం సీఎంఆర్ బియ్యం విధానంలో గతంలో ఉన్న నిబంధనలు మార్చి టాస్క్ ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వానికి వచ్చేలా చూడాలి లేనట్లయితే సంబంధిత రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలి. ఆ విధంగా ముందుకు పోయినట్లయితేనే రైస్ మిల్లు నుండి బకాయిలు తగ్గి అవకాశం ఉంది సకాలంలో ప్రభుత్వానికి వచ్చే సీఎ కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయి

మిల్లింగ్ చార్జీలను పెంచాలి

పెరుగుతున్న ధరలకు, ఖర్చులు కనుగుణంగా మిల్లింగ్ చార్జీలను పెంచాలని ఇప్పటికే జిల్లా మరియు రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నుండి పలుసార్లు ప్రభుత్వానికి వినతి పత్రాలు సమర్పించారు. క్వింటాల్ ధాన్యం మెల్లింగుకు రూ.100 ఇవ్వాలని మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల జరిగిన క్యాబినెట్ సబ్ కమిటీలో కూడా ఈ విషయాన్ని రాష్ట్ర నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. తమిళనాడు ఆంధ్ర ప్రదేశ్ కర్నాటక తదితర పొరుగు రాష్ట్రాలలో ఇస్తున్న మిల్లింగ్ చార్జీలను మన రాష్ట్రంలో కూడా పెంచి అమలు చేయాలని కోరుతున్నారు. 2014వ సంవత్సరం నుండి ప్రభుత్వం ప్రస్తుతం క్వింటాలుకు పది రూపాయలు మాత్రమే మిల్లింగ్ చార్జీలను ఇస్తుంది. రైస్ మిల్లర్స్ చేసిన విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకొని దొడ్డు ధాన్యం మిల్లింగ్‌కు 40 రూపాయలు సన్న ధాన్యం మిల్లింగుకు 50 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. దీని వలన ప్రభుత్వానికి ఒక సీజన్‌కు సుమారు రూ.340 కోట్ల భారం పడుతుందని తెలిసింది.

పేదల పక్షపాతి పాల్వాయి రమేష్



- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-నేరేడుచర్ల

పేద ప్రజల పక్షపాతి పాల్వాయి రమేష్ అని, సేవ చేయడమే ఆయన ఎంచుకున్న మార్గమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. నేరేడుచర్ల మండల కేంద్రంలో పాల్వాయి రమేష్ అకాల మరణం చెందడంతో మంగళవారం ఆయన యొక్క పార్థీవ దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉన్నత కుటుంబంలో పుట్టినప్పటికీ కులమతాలకు అతీతంగా ప్రజలకు సేవ చేసేవాడని ఆయన కొనియాడారు. తను నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు పోరాడారని, ఆయన మరణం పేదలకు తీరనిలోటని ఆయన పేర్కొన్నారు. నేరేడుచర్ల ఉమ్మిడి మండలంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా అతని కలిసి విన్నవించితే దయార్ధ హృదయంతో ఆర్థిక సహాయం అందించేవాడని కొనియాడారు. ఆయనతోపాటు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్, కందగట్ల అనంత ప్రకాష్, మండల కార్యదర్శి సిరికొండ శ్రీను, కుంకు తిరుపతయ్య నీలా రామ్మూర్తి, బొల్లెపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల సాధనకు పోరాటం

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్



కార్మికుల హక్కుల సాధన కోసం సీఐటీయూ నిరంతరం పోరాటం చేస్తుందని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను అన్నారు. మంగళవారం స్థానికంగా నిర్వహించిన సమావేశంలో పలువురు మున్సిపాలిటీ చెత్త బండి ఆటో డ్రైవర్లు సీఐటీయూలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంట్రాక్ట్ బేసిక్‌లో పనిచేస్తున్నటువంటి మున్సిపాలిటీ చెత్త బండి ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి సేవలందించిన కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. నాడు అవసరాల రీత్యా కార్మికులను కాంట్రాక్ట్ బేసిక్ లో తీసుకొని నేడు వారిని తొలగించేందుకు కుట్రలు చేయడం అన్యాయ మన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాలు రద్దుచేసి నాలుగు కోడ్‌లుగా విభజించి కార్మికులను కట్టు బానిసలాగా చేయాలని చూస్తుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష ,కార్యదర్శులు పాశం పుల్లయ్య, మామిడి శేఖర్, కమిటీ సభ్యులు పిట్ట సాయి, పార్ధ బోయిన సోమయ్య, బండి కనకారావు, పిల్లుట్ల శోభన్ బాబు, కటారి కిరణ్, మాదాస్ శౌరి తదితరులు పాల్గొన్నారు.

అత్తపై హత్యాయత్నం చేసిన అల్లుడి అరెస్ట్

నవతెలంగాణ-నేరేడుచర్ల

అత్తపై అత్యాయత్నం చేసిన అల్లుడిని పట్టుబడి చేసి రిమాండ్ పంపినట్లు నేరేడుచర్ల ఎస్సై రవీందర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం సోమవారం నాడు పట్టణంలోని జాన్ పహాడ్ రోడ్డు లో పాలకవీడు మండలం చెరువు తండా కు చెందిన బానోతు నీలాపై ఆమె అల్లుడు లావుడియా. నాగేశ్వరరావు రింగుపానాతో అత్యాయత్నం చేయగా అతన్ని మంగళవారం పట్టుబడి చేసి అతడు తన నేరాన్ని అంగీకరించగా కోర్టు నందు హాజరు పరిచినట్లు తెలిపారు.

30నుంచి కాళికాదేవి అమ్మవారి ఉత్సవాలు



నవతెలంగాణ-చిలుకూరు

ఈనెల 30వ తేదీనుంచి కాళికాదేవి అమ్మవారి ఉత్సవాలను ప్రతి ఒక్కరూ ఘనంగా నిర్వహించుకోవాలని దేవాలయ కమిటీ అధ్యక్షులు బట్టు వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండలంలోని జానకి నగర్ తండా గ్రామంలో కాళికాదేవి అమ్మవారి ఉత్సవాల కరపత్రాన్ని విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈనెల 30నుంచి వచ్చేనెల ఒకటవ తేదీ వరకు జరిగే ఉత్సవాలలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ ఉత్సవాలలో మొదటి రోజు కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతిచే ప్రారంభించబడుతుందన్నారు. 31న లడ్డు వేలం పాట, పురవీధుల్లో అమ్మవారి ఊరేగింపు ఉంటుందని, హెూమంలో కూర్చునేవారు ముందుగా పేర్లను నమోదు చేసుకోవాలని పిలుపుచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు బట్టు కరీం చందు రత్నావత్ తిరుమల నాయక్ కోశాధికారి దుంగ్రోతులాలు ప్రధాన కార్యదర్శులు బట్టు అభిషేక్ బట్టు కేవల్ పంతు కమిటీ సభ్యులు బట్టు దేవోజి బట్టు సక్రు ముఖ్య సలహాదారులు బట్టు శ్రీనివాస్ బట్టు రమణ బట్టు వెంకటేశ్వర నాయక్ బట్టు రమేష్ పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

నవతెలంగాణ-పెన్ పహాడ్



మండలంలోని భక్తాలపురం గ్రామంలో మండల పశు వైద్యాధికారి వెంకన్న ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను మంగళవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణంలో మార్పుల వల్ల పశువులకు వివిధరకాల వ్యాధులు సంభవిస్తాయని వాటి నివారణ కోసం నాలుగు నెలలు దాటిన ప్రతి పశువుకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా పశువులకు నట్టల మందులను యజమానులకు అందచేశారు. ఈ సందర్భంగా గ్రామంలో 25 పశువులకు, 110 గేదలకు వైద్య పరీక్షలు చేసి టీకాలు వేయటం జరిగినట్లు వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్రలు మాతంగి సైదులు, నగేష్, మహమ్మద్ అలీ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

వైద్యవృత్తికి ఆద్యుడు నాయీ బ్రాహ్మణుడు

- నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతి

నవతెలంగాణ-కోదాడ టౌన్



వైద్య వృత్తికి ఆద్యుడు నాయీ బ్రాహ్మణుల కులదైవమైన వైద్య నారాయణ శ్రీ భగవాన్ ధన్వంతరి స్వామి అని నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు పేర్కొన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని సంఘ భవనంలో నాయి బ్రాహ్మణ పెద్దలంతా కలిసి ధన్వంతరి స్వామి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సృష్టిలో మానవ జన్మ మొదలైన నాటి నుంచి మందులు లేని రోజుల్లో ఆయుర్వేద వైద్యంతో వైద్యం అందించిన మహనీయుడు ధన్వంతరి స్వామి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు సురభినరసయ్య, ఆలేటి పెద్ద సత్యనారాయణ, తాడేపల్లి గోవిందరావు, ఆలేటి చిన్న సత్యనారాయణ, పాలూరి సత్యనారాయణ, ఆలేటి రాంబాబు, ఆలేటి వెంకటేశ్వర్లు, గుడిమల శ్రీహరి, సంఘ అధ్యక్షులు ఆలేటిగోపి, ఉపాధ్యక్షులు వెన్నెల శ్రీను, వినుకొల్లు శ్రీను, సన్నాయిల వీరబాబు, ఉపాధ్యక్షులు మురళి, ప్రచార కార్యదర్శి ఆలేటి రాజేష్, తూముల రాంబాబు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్షిప్‌లను విడుదల చేయాలి

- విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుంటే.. కాంగ్రెస్‌కు బీఆర్ఎస్‌కు పట్టిన గతే
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఫీజు దీక్ష



నవతెలంగాణ-సూర్యాపేట

పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక 60ఫీట్ రోడ్డులో చేపట్టిన ఫీజ్ దీక్షను ఉద్దేశించి మాట్లాడారు. గత నాలుగు సంవత్సరాల నుండి విద్యార్థులకు అందజేయాల్సిన ఉపకార వేతనాలు వేల కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా విద్యార్థుల చదువులతో చెలగాటమాడుతుందన్నారు. విద్యార్థులకు స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ మెస్ కాస్మోటిక్ బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేస్తానని గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్ విద్యార్థులను విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. దీని ద్వారా పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారన్నారు. విద్యార్థులను విద్యారంగాన్ని విస్మరించిన గత ప్రభుత్వాన్ని విద్యార్థి లోకం పాతాలోకానికి తొక్కిందని, అదే దారిలో పయస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయకపోతే ప్రభుత్వాన్ని గద్దె దించేంత వరకు విద్యార్థి ఉద్యమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పెద్దలు రాజకీయాలకు ఇచ్చిన ప్రాధాన్యత విద్యార్థుల సంక్షేమానికి ఇవ్వడం లేదన్నారు. ఇంతవరకు తెలంగాణ రాష్ట్రంలో ఎక్సైజ్ మంత్రి ఉన్నాడు తప్ప విద్యాశాఖ కు మంత్రి లేరని ఎద్దేవా చేశారు. స్కాలర్షిప్ విడుదల కాకపోవడంతో కళాశాల యాజమాన్యాలు కళాశాలల ను నడపలే మని చేతులెత్తేస్తున్నారని, దీని ద్వారా విద్యార్థులు రోడ్డుమీదికి వచ్చే పరిస్థితి ఏర్పడిందన్నారు. తక్షణమే విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్లు విడుదల చేయాలని విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా పలు కళాశాలల యాజమాన్యాలు, లెక్చరర్లు,విద్యార్థి,ప్రజా సంఘాల నాయకులు దీక్ష కు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భానోత్ వినోద్ కుమార్, అక్కినపల్లి వినయ్, తాళ్ల వినయ్, పులుసు శ్రవణ్, సంతోష్, మీరజ్ మనోహర్ శివ గోపి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పలువురు మద్దతు, సంఘీభావం..

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన ఫీజు దీక్షకు సాయి త్రివేణి డిగ్రీ కళాశాల చైర్మెన్ పెసర్ల జనార్ధన్, ప్రయివేట్ డిగ్రీ కళాశాలల జిల్లా కార్యదర్శి మైలార్శెట్టి సైదారావు, స్పందన డిగ్రీ యాజమాన్యం సిబ్బంది తీకుల శ్రీనివాసరెడ్డి, ఆర్.కె.ఎల్.కె మేనేజింగ్ డైరెక్టర్ త్యాగరాజు, మహర్షి డిగ్రీ కళాశాల యాజమాన్యం నగేష్ రవికుమార్, సాయి గౌతమి యాజమాన్యం తీకుల సోమిరెడ్డి, భగవాన్ రెడ్డి, లక్ష్మయ్య, శ్రీ మేధా చైర్మన్ నాగేశ్వరరావు, సిద్ధార్థ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్,డి.ఎస్.ఓ జిల్లా కార్యదర్శి భాషపంగ సునీల్, పిఎస్ఎమ్ జిల్లా కార్యదర్శి వెంకన్న, గోపి సంఘీభావం తెలిపారు.

బస్‌డిపో ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరిలో బస్ డిపో నిర్మాణం చేపట్టాలని మండల కేంద్రం నుండి సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంకు సాధన కమిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి, అనంతరం గ్రీవెన్స్ సెల్‌లో కలెక్టర్‌కు బస్ డిపో నిర్మాణం చేపట్టాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తిరుమలగిరి బస్ డిపో కన్వీనర్ కడెం లింగయ్య మాట్లాడుతూ.. తిరుమలగిరి నుండి సూర్యాపేట జిల్లా కలెక్టర్ వరకు బైక్ ర్యాలీపై సూర్యాపేట కలెక్టర్ ఆఫీస్ వెళ్లి తిరుమలగిరిలో బస్ డిపో నిర్మాణం చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. తిరుమలగిరిలో బస్ డిపో నిర్మాణం చేసినట్లయితే తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి కావడానికి వీలుగా ఉంటుందన్నారు. తిరుమలలో బస్ డిపో ఏర్పాటు చేయకపోతే నవంబర్ 1వ తేదీ నుండి 11వ తేదీ వరకు బస్ డిపో కన్వినింగ్ కమిటీ ఆధ్వర్యంలో బస్సు డిపో నిర్మాణం చేపట్టాలని తిరుమలగిరి పరిసర ప్రాంత ప్రజలను సమీకరించి రిలే నిరాహార దీక్షలు చేపడతామని, దశలవారీగా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఆందోళన, పోరాటాలను ఉధృతం చేస్తామని బస్ డిపో సాధన కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బస్సు డిపో సాధన కమిటీ కన్వీనర్ కడెం లింగయ్య, ఎస్కే పాషా, వేల్పుల లింగయ్య, కొండ సోమయ్య ,చిలకల రమేష్, వేల్పుల కుమార్ ,రూపని వెంకన్న, స్వచ్ఛంద సేవా సమితి నాయకులు ఉపేందర్ ,వంగూరి మల్లేష్, బిల్లి కొమురయ్య, కదారి లింగయ్య ,చిత్తలూరు సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడులను అరికట్టాలి



- డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, సీఐ చరమంద రాజులకు వినతి

నవతెలంగాణ-హుజూర్ నగర్

జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టారని కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డికి, హుజూర్నగర్ సీఐ చేరామంద రాజులకు జర్నలిస్టుల సంఘాల యూనియన్ నాయకులు ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఐజేయు జిల్లా అధ్యక్షుడు కోలా నాగేశ్వరరావు వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ హుజూర్నగర్ నియోజకవర్గం అధ్యక్షుడు దుగ్గి ఉష్షశ్రీ మాట్లాడుతూ వీ-6 రిపోర్టర్ వెచ్చా సందీప్‌పై దాడి చేసిన వ్యక్తులను పోలీసులు వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి అన్నారు. జర్నలిస్టుల రక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పార్లమెంట్ అసెంబ్లీలో చట్టాలను తీసుకువచ్చి వారికి సరైన భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘాల యూనియన్ నాయకులు ప్రతినిధులు బసవోజు శ్రీనివాసాచారి జానీ భాష రాజా రమేష్ టి రమేష్ రెడ్డి పండ్ల నాగరాజు వట్టికూటి మహేష్ జెట్టి తేజస్ దేవరం వెంకట్ రెడ్డి కాంపాటి సందీప్ జయరాజు తండ్రి నరేష్ వెంకన్న వి6 గీత రామనాథం నరేష్ రాంప్రసాద్ నక్క నరేష్ నరేందర్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోండి

- జాతీయవాదులకు మద్దతు నివ్వండి: తీకుళ్ళ సాయిరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



రాబోయే మార్చి లో జరిగే వరంగల్, ఖమ్మం, నల్లగొండ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో అర్హత గల ఉపాధ్యాయులు తమ ఓటును బాధ్యతగా భావించి వెంటనే నమోదు చేసుకోవాలసిందిగా ఎపియుఎస్, టిపియుఎస్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు తీకుళ్ళ సాయిరెడ్డి కోరారు. మంగళవారం స్థానిక ఫైర్‌స్టేషన్ దగ్గర ఉన్న గురుకుల పాఠశాలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 2019 లో ఉన్న ఓటర్ జాబితా పూర్తిగా రద్దయినందున ప్రతి ఒక్కరూ మళ్ళీ నమోదు చేసుకోవాల్సిందేనని తెలిపారు. నమోదుకు నవంబర్ ఆరవ తేది వరకు మాత్రమే గడువు ఉన్నదని వెంటనే నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. గత మార్చి నుండి ఉద్యోగవిరమణ పొందిన వారు కూడా తమ ఓటును నమోదు చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయుల సౌకర్యార్ధం సూర్యాపేట లోని వాణిజ్య భవన్ సెంటర్ లో గల సాయికృష్ణ నెట్ సెంటర్ లో అందించే ఉచిత సేవలను వినియోగించుకొని అందరూ తమ ఓటును నమోదు చేసుకోవచ్చు అన్నారు. ప్రస్తుతం విద్యారంగ, ఉపాధ్యాయుల, అధ్యాపకుల సమస్యలు,మెడికల్ కళాశాలల సమస్యలు పరిష్కరించ బడాలంటే, ప్రభుత్వ పాఠశాలలు, విద్యాలయాలు కాపాడ బడాలంటే జాతీయవాదులకు అండగా నిలిచి కౌన్సిల్‌కు పంపాలని ఉపాధ్యాయులను సాయిరెడ్డి కోరారు.

అర్వపల్లి: తిమ్మాపురం, అర్వపెల్లి తదితర పాఠశాలలను తీకుళ్ళ సాయిరెడ్డి సందర్శించి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలసిందిగా ఉపాధ్యాయులందరిని కోరారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ఆన్ లైన్లో, ఆఫ్ లైన్లో దరఖాస్తు చేసుకొనుటకు 1)దరఖాస్తు ఫామ్19, 2)సర్వీస్ సర్టిఫికెట్ పైన ప్రధానోపాధ్యాయులు/ప్రిన్సిపాల్ సంతకం చేసిన సర్వీస్ సర్టిఫికెట్ కాపీ 3)ఓటరు ఐడి, 4).ఆధార్ కార్డ్, 5)పాస్పోర్ట్ సైజ్ ఫొటో ఉండాలన్నారు.

జాయింట్ కలెక్టర్ సేవలు మరువలేనివి

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బీఎస్.లత బదిలీ
- వీడ్కోలు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జాయింట్ కలెక్టర్‌గా బీఎస్.లత పూర్తి సేవలు అందించారని, అతి తక్కువ సమయంలో ఎక్కువ కార్యక్రమాలను విజయవంతం చేశామని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బదిలీపై జగిత్యాల్ జిల్లాకు వెళుతున్న సందర్భంగా ఏర్పాటుచేసిన వీడ్కోలు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. జాయింట్ కలెక్టర్ లత ఏ పనిలోనైనా నిర్ణయం త్వరగా తీసుకునే వారిని, సమస్యను వెంటనే పరిష్కరించే విధంగా సూచనలు తెలిపే వారిని కలెక్టర్ అన్నారు. జిల్లాలో ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించారని, జాయింట్ కలెక్టర్ రెవెన్యూ బదిలీపై వెళ్లడం తీరని లోటుని కలెక్టర్ పేర్కొన్నారు. కింది స్థాయి ఉద్యోగులకు ఎలాంటి సమస్య వచ్చినా నిర్భయంగా తెలిపే వారిని కలెక్టర్ కొనియాడారు. జిల్లాకు కొత్తగా వచ్చిన తనకు అన్ని విషయాలలో పూర్తి సహకారాన్ని అందించి మంచి సపోర్టుగా నిలిచారని కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం జాయింట్ కలెక్టర్ లత మాట్లాడుతూ ఇక్కడకు బదిలీపై వచ్చినప్పుడు ఎన్నికలలో ముగ్గురు కలెక్టర్లతో పని చేయాల్సి ఉంటుందని తన తోటి ఉద్యోగులు తెలిపారని, కానీ ఇక్కడ వచ్చాక కిందిస్థాయి సిబ్బందితో పనిచేసి ఎన్నికల సమర్థవంతంగా నిర్వహించామని తెలిపారు. అన్ని విషయాలలో జిల్లా కలెక్టర్ పూర్తి సహకారం అందించారని అందువల్లనే ప్రతి పనిని సమర్థవంతంగా చేయగలిగామని తెలిపారు. ప్రతి ఉద్యోగికి బదిలీలు సర్వసాధారణమని, ఇంతకాలం తనకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఉద్యోగికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జిల్లా అధికారులు రెవెన్యూ సిబ్బంది జాయింట్ కలెక్టర్ బిఎస్ లతను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు వేణుమాధవ్, శ్రీనివాసులు, సూర్యనారాయణ, సిపిఓ ఎల్ కిషన్ ఎస్సీ కార్పొరేషన్ ఎడి శ్రీనివాస్ నాయక్ జిల్లా కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి, ఎలక్షన్ సూపర్డెంట్ శ్రీనివాసరాజు, డిటి పద్మారావు, డిటిడిఓ రవికుమార్, డీఆర్డిఓ శిరీష, డిటిడిఓ శంకర్, డిఇఓ అశోక్ కుమార్, ఎస్సీ అభివృద్ధి అధికారి లత, బీసీ అభివృద్ధి అధికారి అనసూయ, డి సి ఓ పద్మ, తాసిల్దార్లు ఎంపీడీవోలు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ అదనపు నూతన కలెక్టర్‌గా పి.రాంబాబు



జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్‌గా పి.రాంబాబును నియమిస్తూ రాష్ట్ర ప్రబుత్వం సోమవారం ఆదేశాలను జారీ చేసింది. ప్రస్తుతం జగిత్యాల జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్గా విధులు నిర్వహిస్తున్న స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పి రాంబాబు ను సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ విభాగానికి బదిలీ చేశారు.ప్రస్తుతం సూర్యాపేట జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్గా ఉన్న బిఎస్ లతాను జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ జగిత్యాలకు బదిలీ చేస్తూ ఆదేశాలను జారీ చేసింది.

నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
బుధవారం | అక్టోబర్ 30, 2024 | www.navatelangana.com

యాదవవిద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో వెంకటేశ్‌యాదవ్‌కు సన్మానం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యాదవ విద్యావంతుల వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిభాపూలే జాతీయ అవార్డు గ్రహీత కొడారి వెంకటేశ్‌యాదవ్‌ను మంగళ వారం భువనగిరిలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనంద్‌యాదవ్ మాట్లాడుతూ యాదవ ముద్దుబిడ్డ కొడారి వెంకటశ్ యాదవ్‌కు మహాత్మా జ్యోతిభాపూలే జాతీయ అవార్డు రావడం జిల్లా యాదవ కులస్తులందరికీ గర్వంగా ఉందన్నారు.యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల యాదమల్లయ్య యాదవ్ మాట్లాడుతూ కొడారి వెంకటేష్, సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు యాదవ జాతి చైతన్యానికి, అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల యాదమల్లయ్య యాదవ్, జిల్లా నాయకులు తోటకూర కృష్ణాయాదవ్, పాక జహంగీర్‌యాదవ్,పసుల నర్సింహ యాదవ్, ప్రవీణ్ పాల్గొన్నారు.



పూల నాగయ్యకు ఘనసన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలలో కార్యవర్గ సభ్యుని ఎన్నికైన సీనియర్ ఫిజికల్ డైరెక్టర్, పూల నాగయ్యను అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు. అభినందించిన వారిలో తెలంగాణ రాష్ట్ర కబడ్డీ సంఘం అధ్యక్షుడు కాసాని వీరేశం, ప్రధాన కార్యదర్శి మహేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు, ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు ఉన్నారు.



భయాందోళనలో రామన్నపేట ప్రజలు

- అందుకోసమే కలెక్టర్, జేసీలను బదిలీ చేశారా...?

నవతెలంగాణ-రామన్నపేట

ఆదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ రామన్నపేట ప్రాంతంలో నెలకొల్పుతున్న నేపథ్యంలో కాలుష్య నియంత్రణ బోర్డ్ ఏర్పాటుచేసిన ప్రజాభిప్రాయ సేకరణలో యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ బెన్‌షా లోమ్ పాల్గొని ప్రజాభిప్రాయ సేకరణను నమోదు చేసుకున్నారు. కలెక్టర్ హనుమంత కే.జెండగేకు అభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాన్ని యథాతథంగా నివేదిక రూపొందించి పంపించాలని అఖిలపక్షం, పర్యావరణ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.మరోసారి పర్యావరణ పరిరక్షణ వేదిక సభ్యులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, బీఆర్ఎస్‌నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మండలంలోని వివిధ కుల సంఘాల నాయకులు సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని వినతిపత్రాలను అందజేశారు. ఇదిలా ఉండగా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే, అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, ఇతర జిల్లా స్థాయి అధికారులు బదిలీ కావడంతో రామన్నపేట మండల ప్రజల్లో అనుమానాలు, భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ముందు స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో రూ.100 కోట్లు తీసుకున్నారని, ఎక్కడ చూసినా ఆదానికోసమే ప్రభుత్వం జిల్లా అధికారులను బదిలీ చేస్తే అనుమానం వ్యక్తం చేస్తారని ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా 13 జిల్లాల కలెక్టర్లను, ఇతర అధికారులను బదిలీ చేశారని చర్చించుకుంటున్నారు.వాస్తవమో, అవాస్తవమో తెలీదు కానీ మండలకేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ప్రజలు విస్తృతంగా చర్చించుకుంటున్నారు.ఫ్యాక్టరీ ఏర్పాటుకు లైన్‌క్లియర్ అయినట్టు అయ్యిందని అందుకే బదిలీ చేశారని మాట్లాడుకోవడం కనిపించింది.దీంతో ఆదాని బలవంతుడు కాబట్టే మన అభిప్రాయానికి విలువ లేకుండా పోతుందని, ఇంతమంది ప్రజలు ముక్తకంఠంతో ఫ్యాక్టరీ వద్దంటున్నా ప్రభుత్వం వినిపించుకోవడంలేదని అనుమానాలను వ్యక్తమవుతున్నాయి.ప్రజల వ్యతిరేకతను ప్రత్యక్షంగా చూసిన అధికారులు బదిలీ కావడంతో ప్రజలు మానసిక ఆవేదనకు గురవుతున్నారు.





ఫ్యాక్టరీ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం లేదని ప్రకటించాలి

కాలుష్యాన్ని వెదజల్లి, ప్రజల ప్రాణాలను బుగ్గిపాలు చేసే సిమెంట్ ఫ్యాక్టరీని ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం లేదని పాలకులు చొరవ తీసుకొని ప్రభుత్వాధికారుల చేత ప్రకటన ఇప్పించాలని రామన్నపేట, కొమ్మాయిగూడెం, సిరిపురం, వెల్లంకి, బోగారం, జనంపల్లి, చిట్యాల మండలం పెద్దకాపార్తి గ్రామాల ప్రజలు ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.మండల ప్రజలు ఇంత భయాందోళన వ్యక్తం చేస్తున్నా పాలకులకు పట్టడం లేదని, ప్రజల భయాందోళనను నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ప్రజలు పాలకులను ప్రశ్నిస్తున్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రామన్నపేట

మండలకేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన గొరిగె పద్మ మంగళవారం మృతి చెందడంతో కాంగ్రెస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పద్మ మృతదేహంపై పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, ,కాంగ్రెస్ నాయకులు గోదాస్‌పృథ్వీరాజ్, కోట సుధాకర్, మోటె రమేష్, గొలుసులప్రసాద్, లెక్కల ప్రవీణ్, గోదాసు శీను, మహమ్మద్ రిజ్వాన్, బైర బోయిన శోభ, రాజు, కళ్లెం ధర్మానంద్ తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ ప్రాంతాలను పరిశీలించిన విజయభారతి

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని సాయి ధామం ఆశ్రమంలో జాతీయ మానవహక్కుల కమిషన్ సాయిధామం ఆశ్రయ నిర్వాహకులు చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు బాగున్నాయని జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ విజయభారతి కొనియాడారు. బొమ్మలరామారం మండలంలోని పెద్ద పర్వతాపూర్ లో గల ఆశ్రమాన్ని సాయి ధామం ఆశ్రమాన్ని సందర్శించారు. దేవాలయాలను, గోశాలను, సాధకుల అవాసాలను పరిశీలించారు. దాతల సహకారంతో పదవ తరగతి వరకు ఉచితంగా ఇంగ్లీష్ మీడియం స్కూల్ నిర్వహించడం గొప్ప విషయమన్నారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ పీఠాధిపతి రమానంద ప్రభుజీ, చంద్రారెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



నూతన కలెక్టర్‌ను కలిసిన మున్సిపల్‌చైర్మెన్

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్‌లో నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ హనుమంతురావును మున్సిపల్ చైర్ పర్సన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్‌కమిషనర్ రామాంజులరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.



నమాతుపల్లి దేవస్థానానికి నోటిఫికేషన్ జారీ

- దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని స్వయంభు శ్రీ పూర్ణగిరి సుదర్శన లక్ష్మీనర్సింహస్వామి ఆలయం పాలకవర్గం ఎన్నుకోవడానికి హైదరాబాద్ ఎండోమెంట్ డిప్యూటీ కమిషనర్ నోటిఫికేషన్ జారీ చేసినట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

పోరు బాటను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-రాజపేట

మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం కృషిచేసి గ్రామ అభివృద్ధి కోసం సర్పంచులు ఖర్చు చేసిన నిధుల మంజూరీకై వచ్చే నెల 4వ, తేదీన నిర్వహించే పోరుబాటను విజయవంతం చేయాలని రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్‌రెడ్డి కోరారు.మంగళవారం ఆయన రాజపేటలో విలేకర్లతో మాట్లాడారు.నవంబర్ 4వ, తేదీ ఉదయం 8 గంటలకు బంజర హిల్స్ పెద్దమ్మ గుడి వద్దకు సర్పంచులు అందరూ తప్పక హాజరు కావాలని కోరారు. వడ్డీలకు డబ్బులు తెచ్చి గ్రామాల అభివృద్ధి చేసినప్పటికీ నిధులు మంజూరి కాలేదని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే బకాయి బిల్లులు చెల్లించి సర్పంచులను ఆదుకోవాలని లేనిపక్షంలో కొందరు సర్పంచులు ఆత్మహత్య చేసుకునే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమిస్తామని గుంటి మధుసూదన్‌రెడ్డి హెచ్చరించారు.

ఎరువుల దుకాణాల్లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి తనిఖీ

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈపాస్ మిషన్, స్టాక్ రిపోర్టు, యూరియా,డీఏపీ నిల్వలను వెరిఫై చేశారు.దుకాణం యజమానులకు తగు సూచనలు, సలహాలు చేశారు.నిబంధనల ప్రకారం చెరువుల దుకాణాలు కొనసాగించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట రాజపేట మండల వ్యవసాయ అధికారిని పద్మజ ఉన్నారు.



గ్రామపంచాయతీ రికార్డుల పరిశీలన

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని వెంకటాపురం గ్రామపంచాయతీ కార్యదర్శి సురేష్‌రెడ్డి అవకతవకలకు పాల్పడినట్లు, పారిశుద్ధ్యం పై అలసత్వం వహించినట్లు గ్రీవెన్స్‌డేలో కలెక్టర్‌కు ఆ గ్రామ మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశం ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు చౌటుప్పల్ డీఎల్పీఓ ప్రతాప్‌నాయక్ మంగళవారం గ్రామ పంచాయతీ రికార్డులు పరిశీలించి విచారణ చేపట్టారు. త్వరలోనే విచారణ నివేదికను కలెక్టర్‌కు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్త నర్సింహా, బోడ సుదర్శన్, కర్నెకంటి యాదయ్య, జక్కుల మత్స్యగిరి, తోట నాగయ్య, చిలుముల నర్సిరెడ్డి, జక్కుల నవీన్, జక్కుల రాములు, జక్కుల రోశయ్య, కొత్త ఈరయ్య పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలుకేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

నవతెలంగాణ-గుండాల

మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురంరాజు,మండల కార్యదర్శి పోతరబోయినసత్యనారాయణ కోరారు.ఈ విషయమై మంగళవారం డిప్యూటీ తహసీల్దార్ నీలిమకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో వరి కోతలు ప్రారంభమై నెలరోజులు దాటినా ప్రభుత్వ కొనుగోల కేంద్రాలు ప్రారంభించకపోవడం వల్ల మద్దతు ధర కంటే అతి తక్కువధరలకు దళారులకు అమ్ముకుంటూ రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే అదునుగా భావించిన ప్రయివేట్ కాంటాల మధ్య దళారులు బస్తాకు రెండు కిలోలు కోత విధించి,తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ రైతులను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ అనుమతులు లేకుండా కాంటాలు నిర్వహిస్తున్న దళారులపై రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మల్లెబోయిన బాలయ్య, ఖాదరి లక్ష్మయ్య, గడుగు నర్సింహ,రమేష్, మల్లేశ్,యాదయ్య పాల్గొన్నారు.



మూసీ ప్రాంతాన్ని స్పెషల్ జోన్‌గా గుర్తించి ప్రత్యేక నిధులు కేటాయించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్

నవతెలంగాణ-వలిగొండ

మూసీప్రాంతాన్ని ప్రత్యేక జోన్‌గా గుర్తించి నిధులు విడుదల కేటాయించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ డిమాండ్ చేశారు.మంగళవారం ఆ పార్టీ మండల ఎనిమిదవ మహాసభ జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, కూర శ్రీనివాస్‌ల అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో మూసీ జల కాలుష్యాన్ని అరికట్టేందుకు ఎన్ని ఎస్టీపీలు పెడతారో ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వానికి మూసీ పట్ల, ఈ ప్రాంత ప్రజల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా మూసీప్రాంతాన్ని స్పెషల్‌జోన్‌గా గుర్తించి ప్రత్యేక నిధులు కేటాయించి ఈ ప్రాంత ప్రజలకు మూసీజల కాలుష్యం నుండి విముక్తి కల్పించాలని డిమాండ్ చేశారు మూసీ విషయంలో ప్రభుత్వం వెంటనే అఖిలపక్షాన్ని పిలవాలని మూసిలో కలుస్తాం చేస్తున్న వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బస్వాపూర్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని తమపార్టీ అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు.బస్వాపురం ప్రాజెక్టును ఎప్పుడు పూర్తి చేస్తారు అనేది ప్రభుత్వం దగ్గర స్పష్టత ఉందా అని ప్రశ్నించారు.బస్వాపూర్ ప్రాజెక్టు పనుల పూర్తి కోసం సీపీఐ(ఎం) ఒక్కరోజు దీక్ష చేపట్టబోతుందని తెలిపారు. ఈ మహాసభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ,బట్టుపల్లి అనురాధ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,పీఎస్ఎం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివ,ఈర్లపల్లి ముత్యాలు పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్,చీర్క శ్రీశైలంరెడ్డి,మెరుగు వెంకటేశం, కూర శ్రీనివాస్, కలుకూరి రామచందర్, మండల కమిటీ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి,కందాడి సత్తిరెడ్డి,గాజుల ఆంజనేయులు, మొగిలిపాక గోపాల్,కొండే కిష్టయ్య, ఏలే కృష్ణ,కలుకూరి ముత్యాలు, కవిడే సురేష్, బుగ్గ చంద్రమౌళి దుబ్బ లింగం, భీమనబోయిన జంగయ్య పాల్గొన్నారు.



అభివృద్ధి, సంక్షేమఫలాలు అట్టడుగు ప్రజలకు అందేలా చూడాలి

- కలెక్టర్ హనుమంతురావు

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అట్టడుగు ప్రజలకు చేరేలా అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని కలెక్టర్ హనుమంతురావు అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మినీ మీటింగ్‌హాల్‌లో నూతన బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ మాట్లాడారు.వివిధ శాఖలకు చెందిన అధికారులు అందరు సమన్వయంతో పనిచేసి జిల్లాను అభివృద్ధి పథంలో నిలుపాలన్నారు.జిల్లా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలందించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీ లక్ష్మి నర్సింహస్వామి వారి ఆశీస్సులతో యాదాద్రి భువనగిరి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నడపడానికి నావంతు కృషి చేస్తానని తెలిపారు.వివిధ విభాగాల జిల్లా అధికారులతో డిపార్ట్మెంట్ వారీగా సమీక్షించారు.అందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు.ప్రభుత్వ అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సేవలందించాలని కోరారు.అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపడతామని తెలిపారు.ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు మనందరం పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల జిల్లా అదనపుకలెక్టర్ గంగాధర్,జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా ముఖ్య ప్రణాళిక కార్యనిర్వాహక అధికారి శోభారాణి, ఆర్డీఓలు చౌటుప్పల్ శేఖర్‌రెడ్డి, భువనగిరి కృష్ణారెడ్డి,అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్మోహన్ ప్రసాద్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



లండన్ థేమ్స్‌నదిలా మూసీ నది అభివృద్ధి



- ప్రజా ప్రభుత్వ ఏర్పాటులో ఎన్ఆర్ఐలదీ కీలకపాత్ర
- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

లండన్ థేమ్స్ నదిలా హైదరాబాద్ మూసీనదిని అభివృద్ధి చేస్తామని, ప్రజా ప్రభుత్వ ఏర్పాటులో ఎన్ఆర్ఐలు ల కీలక పాత్ర వహించారని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.లండన్ పర్యటనలో భాగంగా ఎన్ఆర్ఐలతో మీట్ అండ్ గ్రేట్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా వివిధ దేశాల్లో పర్యటించి ముఖ్యమంత్రి మంత్రివర్గ సభ్యులు అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే రాష్ట్రానికి 40 వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చారన్నారు.తెలంగాణలోని యువత ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా సరే ఉద్యోగాలు వ్యాపారాలు చేసుకునే విధంగా వారిని తీర్చిదిద్దడానికి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని స్థాపిస్తున్నామని తెలియజేశారు.మూసీ నది ప్రక్షాళన కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని,హైదరాబాద్ నగరాన్ని ప్రపంచంలో ఉన్న నగరాలతో పోటీపడే విధంగా మూసీ నదిని అభివృద్ధి చేసి పెట్టుబడులు వ్యాపార కార్యక్రమాలు పెంపొందించేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తుందన్నారు.లండన్ లోని థీమ్స్ నది ,దక్షిణ కొరియా రాజధాని సియోల్ లో ఉన్న చుంగెచాన్ నదిల కంటే కూడా గొప్పగా మూసి నదిని ప్రక్షాళన చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు వాటి అమలు విధానంలో ఎన్నారైలు కూడా తమ సూచనలను, సలహాలను ఇచ్చి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు.డ్రగ్స్ మాదకద్రవ్యాల నియంత్రణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించిందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఎన్నారై విభాగం ప్రతినిధులు గంప వేణుగోపాల్,సుధాకర్‌గౌడ్,సుబ్బురు శ్రీకాంత్ ,ఇతర ఎన్నారై ప్రతినిధులు పాల్గొన్నారు.

కొడారి వెంకటేశ్‌కు ఘనసన్మానం

నవతెలంగాణ-భువనగిరి

మహాత్మా జ్యోతిబాపూలే జాతీయ అవార్డు గ్రహీత కొడారి వెంకటేశ్‌ను యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ భువనగిరి పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ శాలువాతో ఆయన్ను సన్మానించి మాట్లాడారు.సీనియర్ జర్నలిస్టుగా, సామాజిక ఉద్యమ నాయకులుగా కొడారి వెంకటేష్ చేసిన సామాజిక సేవలకు గుర్తింపుగా మహాత్మా జ్యోతిబాపూలే జాతీయ అవార్డు రావడం యాదాద్రి భువనగిరి జిల్లాకే గర్వకారణమన్నారు.వెంకటేశ్ ప్రజాస్వామ్య పద్ధతిలో అన్యాయాన్ని ఎదురిస్తూ, ప్రశ్నించే తత్వాన్ని కలిగిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నారన్నారు. భవిష్యత్‌లో మరెన్నో అవార్డులు, రివార్డులు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు రాసాల సాయికుమార్, మహేష్, సంతోష్, శ్రీకాంత్, సంపత్, నర్సింహ పాల్గొన్నారు.



మున్సిపాలిటీ సమస్యలు పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లోని ప్రజా సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహ డిమాండ్‌చేశారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని 13వ వార్డు రామ్‌నగర్‌లో నల్లరమేశ్ అధ్యక్షతన ఆ పార్టీ శాఖ రెండో మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 13వ వార్డులో సీసీ రోడ్లు, డ్రయినేజీ సమస్య తీవ్రంగా ఉన్నాయని తెలిపారు. సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్‌చైర్మెన్, కమిషనర్‌కు పార్టీ ఆధ్వర్యంలో అనేకసార్లు వినతిపత్రాలు అందజేశామని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమస్యలు పరిష్కరించడంలో నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు.సమస్యలు పరిష్కరించకపోతే ప్రజలను సమీకరించి పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.అనంతరం మహాసభలో నూతనకార్యదర్శిగా తొర్పునూరి మల్లేశం, సహాయకార్యదర్శిగా సత్తయ్య, కార్యదర్శివర్గ సభ్యులుగా జటంగి కృష్ణ, జాజుల భిక్షపతి, సుర్కంటినర్సిరెడ్డి, ఏనుగుల యాదయ్య, గంజిరామచంద్రం, దొడ్ల అండాలును ఎన్నుకున్నారు.



ఆలేరు డిగ్రీ కళాశాలలో మున్సిపల్ చైర్మెన్ తనిఖీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పురపాలక సంఘంలోని, ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంగళవారం మున్సిపల్‌చైర్మెన్ వస్పరి శంకరయ్య ఆకస్మిక తనిఖీ చేశారు.డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజారామ్‌పై వచ్చిన ఆరోపణలపై స్పందిం చారు. కళాశాలలోని విద్యార్థుల పట్టికను, విద్యార్థులు రోజు ఎంతమంది హాజరవు తున్నారనే అంశాల పైన రాజారామ్ ను వివరణ కోరారు. ప్రిన్సిపాల్ రాజారాం 350 మందికి రెగ్యులర్‌గా 150 మంది వస్తున్నారని తెలిపారు.మిగతావారు పేద విద్యార్థులు తమ పనులు చేసుకుంటూ ఎగ్జామ్ టైంకు వచ్చి ఎగ్జామ్ రాసి వెళ్తున్నారని వివరించారు. విద్యార్థులను పలు అంశాలపై అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



35 కిలోల గంజాయి పట్టివేత

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

పోలీసులు 35 కిలోల గంజాయిని పట్టుకున్న సంఘటన మంగళవారం మండలంలోని నాగిరెడ్డిపల్లి శివారులో చోటుచేసుకుంది.రూరల్ ఎస్సై వి.సంతోష్‌కుమార్ వివరాలను వెల్లడించారు.భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి గ్రామ శివారులో మంగళవారం భువనగిరి రూరల్ పోలీసులు కారులో 35 కిలోల గంజాయి ఆంధ్రా నుండి హైదరాబాద్‌కు తరలిస్తుండగా పట్టుకున్నారు. మొత్తం నలుగురు కలిసి ముందు ఒక కారును ఇద్దరు ఎస్కార్ట్‌గా వాడి వెనుక కారులో ఇద్దరు గంజాయి తరలిస్తున్నారని పేర్కొన్నారు.నలుగురితో పాటు రెండు కార్లను, గంజాయిని, మూడు ఫోన్లను సీజ్ చేశారు.పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నవీన్‌కుమార్‌కు బీఆర్.అంబేద్కర్ జాతీయ అవార్డు

నవతెలంగాణ-రాజపేట

విద్యార్థి ఉద్యమ నాయకులుగా జీవితాన్ని మొదలుపెట్టి, ప్రజా ఉద్యమకారుడిగా,దళిత చైతన్య వేదికల ద్వారా దళిత బహుజన ఉద్యమాలు చేస్తూ ప్రజలతో మమేకమై ప్రజలకోసమే తన జీవితాన్ని పెట్టి ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని అనేక త్యాగాలు చేసిన పారుపల్లి వాసి మోత్కుపల్లి నవీన్‌కుమార్‌ను సోమవారం జాతీయ అవార్డు వరించింది.హైదరాబాద్ వేదికగా సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 7వ, రాష్ట్ర స్థాయి మహాసభలో ప్రముఖ సినీగేయ రచయిత మౌనశ్రీమల్లిక్, బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా డాక్టర్ బీఆర్. అంబేద్కర్ జాతీయ అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మోత్కుపల్లి నవీన్‌కుమార్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడి జీవితం త్యాగం చేసిన అంబేద్కర్ నాకు స్ఫూర్తి, ప్రజల సమస్యలపై నేను పడిన శ్రమనే ఈ అవార్డు రూపంలో గౌరవం దక్కిందన్నారు.ఈ అవార్డు నా బాధ్యతను మరింత పెంచిందని,ఇంకా ప్రజల నుంచి నేర్చుకోవాల్సింది చాలా ఉందన్నారు.సబ్బండవర్గాల సంపూర్ణ సహకారం వల్లే ఇది సాధ్యమైందన్నారు.బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు .



నూతన కలెక్టర్ హనుమంతరావుకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యాదాద్రి-భువనగిరి జిల్లా కలెక్టర్‌గా హన్మంతరావు మంగళవారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సిద్దిపేట జిల్లా మండలకేంద్రమైన మర్కుక్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, మర్కుక్ మండల నవతెలంగాణ రిపోర్టర్ జాలనియాదగిరి యాదాద్రి-భువనగిరిలో జిల్లాలో ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. స్వాగత శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ దామరకుంట నాయకులు మహ్మద్ లతీఫ్ పాల్గొన్నారు.



శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలి

- ఏసీపీ రమేశ్‌కుమార్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని ఏసీపీ పి.రమేశ్‌కుమార్ అన్నారు. మంగళవారం ఆలేరు పోలీస్ స్టేషన్‌ను సీఐ కొండల్‌రావుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.రికార్డులను పరిశీలించారు. వివిధ కేటగిరిలలో పోలీస్‌సిబ్బందికి రివార్డులు ప్రకటించారు. పెట్రోల్ కార్,బ్లుకోడ్స్, రికార్డులు మెయింటెనెన్స్ చేసిన రైటర్లకు, కిట్టు మైంటైన్ సిబ్బందికి,వృత్తి నైపుణ్యత ప్రదర్శించిన పోలీస్ సిబ్బందిని,వృత్తినైపుణ్యతలో మెళకువలు ప్రదర్శించినందుకు అభినందించారు.సిబ్బంది పరేడ్‌ను పరిశీలించారు. (ఎస్‌హెచ్ఓ) ఎస్ఐ రజనీకర్ పనితీరు పట్ల ప్రశంసలతో కూడిన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సైలు ఆంజనేయులు,యాదగిరి,హెడ్‌కానిస్టేబుల్ సత్యనారాయణ, రైటర్ కిరణ్, కోర్టు కానిస్టేబుల్ రమేష్, సీసీటీంఎస్‌విజయలక్ష్మి,రిసెప్షన్ లావణ్య, రికార్డు మెయింటెన్స్ మల్లిక,చంద్రశేఖర్,బ్లూ కోడ్స్ నవీన్, యాకూబ్, పెట్రోల్ మొబైల్ నవీన్‌కుమార్,బాలయ్య, క్రైంకానిస్టేబుల్ మహేష్,పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.



నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | అక్టోబర్ 30 , 2024 | www.navatelangana.com

అంతర్జాతీయ స్థాయిలో గాంధీ విగ్రహం ఏర్పాటు హర్షణీయం

చండూరు :అంతర్జాతీయ స్థాయిలో అతిపెద్ద మహాత్మా గాంధీ విగ్రహం హైదరాబాదులోని బాపు ఘాట్ లో గాంధీ ఆలోచన విధానాన్ని ప్రతిబింబించే విధంగా నిర్మిస్తామని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించడం హర్షణీయమని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం గాంధీజీ విద్యాసంస్థల లో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాఠశాల క్యాంపస్ లోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్ముడి జీవితం యావత్ ప్రపంచానికి ఆదర్శం,మార్గదర్శనం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి, కందుల కృష్ణయ్య, పులిపాటి రాధిక, పాలకూరి కిరణ్ ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

చేప పిల్లల పంపిణీ

నవతెలంగాణ-పెన్ పహాడ్

రాష్ట్ర ప్రభుత్వం 100శాతం సబ్సిడీపై అందిస్తున్న చేప పిల్లలను జిల్లా మత్స్య శాఖ అధికారి నాగులు నాయక్ మంగళవారం ఇన్‌చార్జి తహసీల్దార్ లాలు నాయక్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం కావాలని ప్రభుత్వం పూర్తి సబ్సిడీపై చేప పిల్లలను అందించడం అభినందనీయమని అన్నారు. మండలంలో ఆరు మత్స సహకార సంఘాల ద్వారా మండలంలోని దుపహాడ్, గాజులమల్కాపురం, లింగాల, మాచారం, మహ్మదాపురం, పెన్ పహాడ్, సింగారెడ్డిపాలెం, పొట్లపహాడ్ గ్రామాల్లోని 30 కుంటలకు 2.89 లక్షల చేప పిల్లలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి సొసైటీల ఖాతాల్లో నేరుగా చేప పిల్లలను ఖరీదు చేసే విధంగా ఎకౌంట్లో అమౌంట్ జమ చేయనున్నట్లు ఆదిశగా ప్రభుత్వం ఆలోచిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఫీల్డ్ మెన్ మల్లికార్జున్, ఫీల్డ్ అసిస్టెంట్ లు ఉపేందర్, సుమలత, డేటా ఎంట్రీ ఆపరేటర్ రోసి, రెవెన్యూ సిబ్బంది, వివిధ గ్రామాల మత్స్య సహకార సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి



- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

ఖరీఫ్ ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని నూతన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె తన చాంబర్లో ధాన్యం సేకరణ పై అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, పౌరసరఫరాల శాఖ అధికారులతో సమీక్షించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్లు, తూకం యంత్రాలు, తేమ కొలిచే యంత్రాలు, ఇతర అన్ని రకాల సామగ్రిని సిద్ధంగా ఉంచాలన్నారు. ధాన్యం కొనుగోలును వేగవంతం చేయడమే కాకుండా, ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించాలని, ఐకేపీ, పీఏసీఎస్ అన్ని ఏజెన్సీలు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన దాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ లో నమోదు చేయాలన్నారు. చెక్ పోస్ట్ ల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం జిల్లాకు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 2023 -24 ఖరీఫ్ కష్టం మిల్లింగ్ రైస్, 2022-23 సి ఎంఆర్‌పై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హరీష్ పాల్గొన్నారు.



క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం

- గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు

నవతెలంగాణ-కోదాడ టౌన్

క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం సమకూరుతుందని ఆరోగ్యమే మహాభాగ్యమని జిల్లా గ్రంధాల చైర్మెన్ వంగవీటి రామారావు మున్సిపల్ చైర్పర్సన్ సామినేని ప్రమీల చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డిలు అన్నారు. మంగళవారం పట్టణ పరిధి కొమరబండ బాలల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎస్‌జిఎఫ్ బాల బాలికల కబడ్డీ పోటీలను వారు ప్రారంభించి మాట్లాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవింద్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ఎజిఎఫ్ సెక్రటరీ ఆజం బాబా కౌన్సిలర్ మామిడి పద్మ డేగ శ్రీధర్.ఎస్ఎంసి చైర్మన్ క్రీడల కన్వీనర్ కొండల్ పెట్టా నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రకాస్ డివిజన్ వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు.



రైతులు యూరియా, ఎరువుల వాడకం తగ్గించాలి

- వ్యవసాయ సహాయ సంచాలకులు డి.ఎల్లయ్య

నవతెలంగాణ-కోదాడరూరల్

రైతులు యూరియా, ఎరువుల వాడకం తగ్గించాలని వ్యవసాయ సహాయ సంచాలకులు డి ఎల్లయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలోని రైతువేదికలో రైతూనేస్తం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి పాలెం రజనీతో కలిసి రైతుల వరి పొలాలను సందర్శించి రైతులకు సమగ్ర సస్య రక్షణ చర్యలను వివరించారు. దీనిలో భాగంగా రైతులు యూరియా ఎరువు వాడకం తగ్గించాలని మరియు వాతావరణంలో మార్పు ల వలన వరి పంటలో బ్యాక్టీరియా ఎండు తెగులు, తాటాకు తెగులు, అగ్గితెగులు, దోమ గమనించడం జరిగినదని రైతులకు తెలియా చేస్తూ ఎండు తెగులు నివారణకు స్ట్రెప్టో మైసిన్, ప్లాంట మైసిన్, లేదా అగ్రిమైసిన్ 80గ్రా, ఎకరానికి 200 లీటర్ నీటికి కలిపి పిచికారి చేయవలెను. దోమ నివారణకు పైమెట్రిజోన్ 120గ్రా ఎకరానికి, ఆకుచుట్ట పురుగు, నల్లి నివారణకు, ఐసోసైక్లోసిరుమ్ 120ఎంఎల్ ఎకరానికి స్ప్రే చేసుకోవాలనీ తెలియపరిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఝాన్సి, సల్మా, మహేష్, నగేష్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ ఎంపీడీవోగా సత్యనారాయణ రెడ్డి

నవతెలంగాణ-అర్వపల్లి

అర్వపల్లి మండల ఇన్‌చార్జ్ ఎంపీడీవోగా సత్యనారాయణ రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ప్రస్తుతం మద్దిరాల ఎంపిడిఓగా విధులు నిర్వహిస్తున్నారు. ఇక్కడ ఎంపీడీవో విధులు నిర్వహిస్తున్న ఎంపీడీవో పవన్ కుమార్‌పై కార్యాలపు ఉద్యోగులు సిబ్బంది పలు ఆరోపణలు చేయడంతో.. ఆయన సెలవుపై వెళ్లారు. ఆయన స్థానంలో ప్రస్తుతం ఇన్‌చార్జ్ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు.



పాఠశాలకు వాలిబాల్స్ బాహూకరణ

నవతెలంగాణ-అర్వపల్లి

మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కి సుమారు 5 వేల రూపాయల విలువచేసే వాలిబాల్స్ మరియు నెట్‌ను వాలీబాల్ జాతీయ సీనియర్ క్రీడాకారుడు పోలీస్ కానిస్టేబుల్ వై.ప్రవీణ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి అవకాశాలు సద్వినియోగం చేసుకొని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు వి. శ్రీదేవి. విమల, స్వర్ణలత, ప్రసన్న, రమేష్, నాగన్న, అంజలి, శ్రీరాములు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు పి. మల్లేశ్ పాల్గొన్నారు.



పర్యావరణానికి హానిచేయకుండా దీపావళి జరుపుకోవాలి

కోదాడ టౌన్:పర్యావరణానికి హానిచేయకుండా దీపావళి జరుపుకోవాలని ఎస్ఆర్ఎం పాఠశాల చైర్మన్ కేశినేని శ్రీదేవి అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని మేళ్లచెరువు రోడ్డులో గల ఎస్ఆర్ఎం పాఠశాలలో మంగళవారం ముందస్తుగా దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలో రంగురంగుల ముగ్గులను వేసి దీపాలను వెలిగించి ఆటపాటలతో సందడిగా గడిపి నరకాసుని దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కేశినేని శ్రీదేవి మాట్లాడారు. తల్లిదండ్రులకు విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమాలు

- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి



నవ తెలంగాణ- నకిరేకల్

ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమాలు చేస్తామని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆ పార్టీ పట్టణ కమిటీ సమావేశం స్థానిక నర్రా రాఘవరెడ్డి భవనంలో బహురోజు ఇందిర అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ఆర్థిక విధానాల వల్ల దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగి నిత్యవసరాలపై ఆ భారం పడిందన్నారు. ధరలను అదుపు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని మండిపడ్డారు. పేదరికం నిర్మూలించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. దీనికి నిరసనగా నవంబర్ 7 నుండి 15 వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్త ఉద్యమాలు నిర్వహిస్తామని చెప్పారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల మాట్లాడుతూ రైతులకు వానాకాలం, యాసంగి సీజన్లకు సంబంధించిన రైతు భరోసాను వెంటనే వారి ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు, నాయకులు సిహెచ్ నాగమణి, ఒంటెపాక కృష్ణ, సాగుంట్ల నరసింహ, గింజల లక్ష్మి, టి శ్రీనివాసరెడ్డి, పన్నాల శశికళ పాల్గొన్నారు.

వంద పడకల ప్రభుత్వాస్పత్రి కోసం ప్రజల ఎదురుచూపులు



- అందని ద్రాక్షగా ఏండ్ల తరబడి హామీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరుప్రభుత్వాస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేయాలని, 1985- 90 నాటి నుండి, ఆలేరు పరిసర ప్రాంత ప్రజలు, ప్రజల చేత ఎన్నికైన స్థానిక ఎమ్మెల్యేలను, ఆయా ప్రభుత్వాలను కోరుతూనే ఉన్నారు.100 పడకల ఆస్పత్రిని మాత్రం పాలకులు ఏర్పాటు చేయడం లేదు. ఆలేరు పరిసర ప్రాంత ప్రజలకు అందని ద్రాక్షగానే మారింది. నియోజకవర్గ కేంద్రమైన ఆలేరు పట్టణంలో ప్రభుత్వాస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా తక్షణమే ఏర్పాటు పాలకపక్షం వారు,ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, పాలక పక్షంలో ఉన్నవారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కోరుతుంటారు.100 పడకల ఆస్పత్రిని ఆచరణలో మాత్రం చేసిన దాఖలాలు లేవు. జాతీయ రహదానికి అనుకొని పట్టణం హైదరాబాద్, వరంగల్ నగరాలకు సమాదూరంలో ఉన్నప్పటికీ, మండల పరిసర గ్రామాలు, ఇతర ప్రాంతాల నుండి ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రికి నిత్యం వేలాదిగా వస్తు ఉన్నప్పటికీ ప్రభుత్వ ఆసుపత్రి స్థాయిని మాత్రం పెంచడం లేదు. ప్రభుత్వ ఆసుపత్రి స్థాయి సరిపోవడం లేదని, వస్తున్న రోగులకు అనుకూలంగా వైద్య సిబ్బంది కొరత ఉందని, వివిధ రకాల రోగులకు చేసే వైద్య పరీక్షలకు సంబంధించిన నిపుణులు అందుబాటులో లేకపోవడం వలన ప్రైవేటు సెంటర్లను ఆశ్రయించాల్సి వస్తుందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఐసీయూ సెంటర్ ఏర్పాట్లు జరిగినప్పటికీ అందుకు కావాల్సిన అనస్తీసియా వైద్యుడు, సిబ్బంది నియమించకపోవడం వలన లక్షలాది రూపాయలు వెచ్చించినప్పటికీ ఐసీయూ సెంటర్ ప్రారంభం నోచుకోవడం లేదని వాపోతున్నారు.జాతీయ రహదారికి ఆనుకొని ఉండడం వలన, రోడ్డు ప్రమాదాల బారిన పడిన ప్రయాణికులు చికిత్స కొరకు ప్రభుత్వాస్పత్రికి వస్తున్నా, ప్రాథమిక చికిత్స చేసి, ఇతర ఆస్పత్రులకు పంపించాల్సిన వస్తుందని ,ఐసీయూ సెంటర్ అందుబాటులోకి వస్తే అత్యవసర సేవల ద్వారా ప్రమాద బాధితుల ప్రాణాలు కాపాడవచ్చని, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను ప్రజలు కోరుతున్నారు.

మున్సిపల్ కార్మికుల పెండింగ్ ఏరియల్స్ వెంటనే చెల్లించాలి

- 12 నుండి నిరవధిక సమ్మె
- సీఐటీయూజిల్లా ఉపాధ్యక్షులు ఎండి .సలీం



నవ తెలంగాణ- క్లాక్ టవర్

మున్సిపల్ కార్మికులకు రావలసిన పెండింగ్ ఏరియర్స్ ఇతడు ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నవంబర్ 12 నుండి నిరవధిక సమ్మె చేస్తామని సీఐటీయూజిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సలీం తెలిపారు మంగళవారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్‌పట్టణ విస్తృతస్థాయి సమావేశం దొడ్డి కొమరయ్య భవన్లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ఏరియర్స్ బకాయిలు ఇవ్వాలని వివిధ రూపాల్లో ఆందోళన చేసినప్పటికీ మున్సిపల్ పాలకవర్గం నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. గత రెండు సంవత్సరాలుగా మున్సిపల్ కార్మికులకు బట్టలు చెప్పులు సబ్బులు నూనెలు గ్లౌజులు రైన్ కోట్లు ఇవ్వడం లేదని అడిగినప్పుడల్లా టెండర్లు పిలుస్తున్నాం త్వరలో ఇస్తాం అని చెప్తూ దాటవేస్తున్నారన్నారు. ఈ మధ్యకాలంలోకార్మికులకు ఆదివారం సెలవు కూడా లేకుండా పండుగలకు వారాంతపు సెలవులు ఇవ్వకుండా పనిచేయుచుకుంటున్నారని ఆరోపించారు. పెండింగ్ ఏరియార్స్, బట్టలు చెప్పులు, పండుగలు, వారంతపు సెలవులు అమలు చేయాలని కోరుతూ ఈ నెల 30 న కమిషనర్ కు సమ్మె నోటీస్ ఇవ్వడం జరుగుతుందని, నవంబర్ 4 నుండి 8 వరకు ఐదు రోజులు మున్సిపాలిటీ ముందు రిలే నిరాహార దీక్షలు చేస్తామని తెలిపారు. అప్పటి వరకు అధికారులు యూనియన్ నాయకులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యలపై చర్చించి పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల నవంబర్ 12 నుండి నిరవధిక సమ్మె చేస్తామని దానికి మున్సిపల్ పాలకవర్గమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండమల్ల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి పెరిక కృష్ణ , వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ, దాసరి లక్ష్మమ్మ, కత్తుల కృష్ణవేణి, తొలకొప్పుల ఈశ్వరమ్మ తీగల ఎల్లమ్మ , కత్తుల సుజాత కత్తుల పద్మ, పాలడుగు వెంకటేశం, పందుల లింగయ్య, పెరిక అంజమ్మ నక్క సత్తయ్య, శ్రీదేవి దేవరకొండ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమా పథకాన్ని అమలు చేయాలి



నవతెలంగాణ-చింతపల్లి

ఎన్నికల ముందు పేదలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభుఽ్యలు నారి ఐలయ్య రాష్ట్ర ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు.మంగళ వారం మండలంలోని వింజమూరు గ్రామంలో జరిగిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయటంలో తర్వాత నిర్లక్ష్యం జరుగుతుందని విమర్శించారు ముఖ్యంగా రైతుల కు సంబంధించిన రైతుబంధు ఉచిత బీమా పథకాన్ని అమలు చేయడంలో ఆలయాపన తగదని వెంటనే రైతుల హామీల అమలు చేయాలని కోరారు. ప్రతి సంవత్సరం జూన్ మాసంలో రైతుల పెట్టుబడి కోసం రైతుబంధు పథకం ద్వారా సాయం అందించడం జరుగుతుంది ఈ సంవత్సరం ఇప్పటికీ ప్రభుత్వం రైతుల ఖాతాలో జమ చేయలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ పేరుతో ఇల్లు నిర్మిస్తామని చెప్పిన నేటికీ ఎక్కడ అమలు కాలేదని విమర్శించారు. హైదరాబాద్ నగరం తో పాటు ఆనుకొని ఉన్న జిల్లాల్లో అన్యాక్రాంతమైన ప్రభుత్వ కుంటలు చెరువులు నాళాలు భూములు లో అక్రమంగా నేర్పించుకున్న ఇండ్లను తొలగించడం హర్షించదగ్గ విషయమే కానీ పొట్టకూటి కోసం హైదరాబాదుకు వచ్చి జీవనం గడుపుతూ తల దాచుకోవడానికి , మూసి ఒడ్డున పేదలు వేసుకున్న గుడిసెలనకు పునరావాసం కల్పించకుండా ప్రత్యామ్నాయ మార్గం చూపకుండా తొలగించడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు దార్ల అమృతాచారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ మండల కార్యదర్శి ఉడుగుండ్ల రాములు మండల కమిటీ సభ్యులు పోలే యాదయ్య పోలోజు బ్రహ్మం కడారి బాలయ్య ఆరకంటి పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయ వంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు మధిర తహసీల్దార్ కార్యాలయం నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర ఇంటింటి కుటుంబసర్వేపై సమీక్షించారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు తయారు చేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశం, జిల్లా స్థాయిలో కలెక్టర్ లు తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలను ఉప ముఖ్యమంత్రి వివరించారు.అనంతరం కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు సమగ్ర ఇంటింటి సర్వేను పక్కాగా చేపట్టాలన్నారు.సర్వేకి వెళ్లే ఎన్యుమారేటర్‌కు ఒక ఐడి కార్డు జారీ చేస్తామన్నారు.మండల స్థాయిలో ఎన్యుమారేటర్లకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయాలన్నారు.ప్రభుత్వ నిర్దేశించే ఫైనల్ ఫార్మాట్‌కు అనుగుణంగా సర్వేలో వివరాలను సేకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థ అదనపు కలెక్టర్ గంగాధర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి శోభారాణి,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంధ,మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

యాదాద్రికి కార్తీక శోభ

- ప్రత్యేక ఏర్పాట్లతో సర్వం సన్నద్ధం
- అన్నవరం తర్వాత గుట్టలోనే అధికంగా సత్యనారాయణ వ్రతాలు
- భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలులి
- ఈవో భాస్కర్‌రావు



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

వచ్చే నెలలో ప్రారంభమయ్యే కార్తీకమాసానికి సంబంధించి యాదగిరిగుట్టలో భక్తులకు ఇలాంటి ఇబ్బంది కాకుండా ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ ఈఓ ఏ భాస్కర్‌రావు తెలిపారు. మంగళవారం కొండపైన ఆయన విలేకర్లతో మాట్లాడుతూఉమ్మడి రాష్ట్రంలో అన్నవరం తర్వాత యాదాద్రి దేవస్థానంలోనే అత్యధికంగా సత్యనారాయణ వ్రతాలు జరుగుతాయన్నారు.అందుకు తగినట్లుగానే భక్తుల రద్దీ కనుగుణంగా సత్యనారాయణ స్వామి వ్రతం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు నవంబర్ 2 నుండి డిసెంబరు ఒకటి వరకు కార్తీకమాసం ఉన్నందున ఈ నెల రోజులపాటు నిత్యం కొండ కింద వ్రత మండపంలో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు 6 బ్యాచ్ ల ద్వారా వ్రతం నిర్వహిస్తామన్నారు .15వ తేదీ కార్తీక పౌర్ణమి సందర్భంగా ఉదయం 5:30 గంటల వ్రతాలు ప్రారంభమవుతాయన్నారు. సాయంత్రం ఏడు గంటల వరకు 8 బ్యాచ్ల ద్వారా వ్రతాలు నిర్వహిస్తామన్నారు . పాతగుట్టలోనెల రోజులు ఐదు బ్యాచ్ల ద్వారా వ్రతాలు నిర్వహిస్తామని, కార్తీక పౌర్ణమి సందర్భంగా 15న ఆరు బ్యాచ్ లతో వ్రతాలు చేపడతామన్నారు.కార్తీకమాసం విశేషమైన పరమ పవిత్రమైన మహిమాన్వితమైన మాసమైనందున అత్యధిక సంఖ్యలో భక్తులు లక్ష్మీనరసింహస్వామి దర్శించుకుంటారని, వారికి తగినట్టుగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కొండ కింద వ్రత మండపంలో హాల్ వన్ టూ లో రొటేషన్ పద్ధతిలో వ్రతాలు జరిపిస్తామన్నారు .కార్తీక పౌర్ణమి సందర్భంగా 15న సాయంత్రం 6:30 గంటలకు ఆకాశ దీపారాధన చేపట్టనున్నట్లు వివరించారు.

రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలి: ఎమ్మెల్యే



నవతెలంగాణ- దేవరకొండ

రేషన్ దుకాణాల ద్వారా ఎలాంటి అవకతవకలు లేకుండా బియ్యం పంపిణీ చేయాలని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మంగళవారం పట్టణం లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రాష్ట్ర పౌర సరఫరా సంస్థ మరియు మండల స్థాయి గిడ్డంగి గోదామును ఆకస్మికంగా తనిఖీ చేశారు. రేషన్ దుకాణాలలో వేలిముద్రల కంటి స్కానర్ (ఐరిస్) ద్వార తమ యొక్క కోటాను రేషన్ కార్డుదారుడు సరియిన తుకంతో పొందాలన్నారు.ప్రత్యక్షంగా రైతుల నుండి ఐ.కే.పి. మరియు పి.ఎ.సి ల ద్వారా సగటు మద్దతు ధరలకు వరిని కొనుగోలు చేయాలన్నారు.దేవరకొండ నియోజక వర్గంలోని తెలంగాణ సంక్షేమ హాస్టల్స్ మరియు అంగన్వాడి సెంటర్ మరియు పాఠశాలల మధ్యహ్నాభోజన పథకానికి సన్న బియ్యం ఇవ్వాలని సూచించారు. అర్హులైన కుటుంబాలకి దీపం కనెక్షన్ల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు..అనంతరం గోదాం హమాలీ ల సమస్యలు అడిగి తెలుసుకొని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, సీపీఐ రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహా రెడ్డి, డాక్టర్ వేణుదర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్, కిన్నెర హరికృష్ణ, డిటిసిఎస్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్, డిల్లర్ కొర్ర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

క్యాట్ లెవల్-1లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

నవ తెలంగాణ -మిర్యాలగూడ రూరల్



పట్టణంలోని కృష్ణమానస కాలనీలో గల శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు ఒలంపియాడ్ పరీక్షలో సత్తా చాటి 115 మంది విద్యార్థులు క్యాట్ లెవల్-1లో ప్రతిభ చాటి క్యాట్ లెవల్ 2కు అర్హత సాధించినట్లు శ్రీచైతన్య విద్యా సంస్థల చైర్మెన్ శ్రీధర్, శ్రీ విద్య తెలిపారు. మంగళవారం విద్యార్థులను అభినందించి మాట్లాడారు. 44 మంది విద్యార్థులు మ్యాట్‌లోను, 30 మంది విద్యార్థులు ప్యాట్‌లోను, 41 విద్యార్థులు చాట్‌లోను అర్హత సాధించినట్టు తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభాపాటవాలకు ఇలాంటి ఒలంపియాడ్ పరీక్షలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, నాగేందర్, సుజిత, ఉపేందర్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులు మధ్య దళారులను ఆశ్రయించొద్దు



- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవ తెలంగాణ -నకిరేకల్

రైతులు మధ్య దళారీలను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాలకు ధాన్యాలు తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని నోముల గ్రామంలో ఎండిసి ఎం ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. రైతు రుణమాఫీ చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ బి. వెంకటరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, సింగిల్ విండో డైరెక్టర్ సామ సత్తిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నకరికంటి ఏసు పాదం, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు యాస కరుణాకర్ రెడ్డి, సామ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుంచం రమణమ్మ సోమయ్య, నాయకులు పొట్ట బత్తుల వెంకటేశం, కాంబ్లె శ్రీధర్, శ్రీను పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | అక్టోబర్ 30, 2024 | www.navatelangana.com

కలెక్టర్‌ను కలిసిన మైనార్టీ నాయకులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్గ పదవి బాధ్యతలు చేపట్టిన ఎం. హనుమంతరావును ఆలేరు మైనార్టీ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పూల బొకే అందజేసి అభినందనలు తెలిపారు.



జిల్లా సమగ్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన వారిలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఎండి రియాజ్ , మైనార్టీ నాయకులు ఎండి అక్బర్ తదితరులు ఉన్నారు.

విద్యుత్ సరఫరాలో ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకోవాలి

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ సరఫరా లో ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటినుండే ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఎస్పీడీసీఎల్ పర్యవేక్షక ఇంజనీర్ వెంకటేశ్వర్లు, ఇతర విద్యుత్తు అధికారులతో విద్యుత్ అంశాలపై సమీక్ష నిర్వహించారు. వేసవిలో విద్యుత్ సమస్యలను అధిగమించేందుకు నల్గొండ పట్టణంతో పాటు, నల్గొండ గ్రామీణంలో అవసరమైన సబ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు



సమర్పించాలని మంత్రి ఆదేశించారు. అంతేకాకుండా, విద్యుత్తు ఓవర్లోడ్ సమస్య లేకుండా చూసేందుకు అవసరమైన అదనపు ట్రాన్స్ఫార్మర్లను సైతం ఏర్పాటు చేయాలని, ఎక్కడైనా అనుకోకుండా విద్యుత్ సమస్య తలెత్తితే తక్షణమే విద్యుత్తు సరఫరా చేసే విధంగా సంచార ట్రాన్స్‌ఫార్మర్లను సైతం సిద్ధంగా ఉంచాలని చెప్పారు. ఇందుకు అవసరమైన ఇతర సామాగ్రి, బడ్జెట్ పై అంచనాలు రూపొందించి తక్షణం తనకు సమర్పించాలని ఆదేశాలు జారీ చేశారు.అనంతరం మంత్రి తన క్యాంపు కార్యాలయంలోనే ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.కాగా వ్యక్తిగత విషయాలు, ఆరోగ్యపరమైన అంశాలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని తమ సమస్యలు తీర్చాలని కోరుతూ ప్రజలు మంత్రికి ఫిర్యాదులను సమర్పించారు. విద్యుత్ శాఖ డిప్యూటీ ఇంజనీర్ నవీద్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ హామీలను వెంటనే అమలు చేయాలి

- కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల వెంకటరమణ

నవతెలంగాణ-సూర్యాపేట

కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం ఏర్పడిన టాడి కార్పొరేషన్‌కు తగిన నిధులు కేటాయించి ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని కల్లుగీత కార్మిక సంఘం(కేజీకేఎస్) రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ అన్నారు. మంగళవారం స్థానిక కల్లుగీత కార్మిక సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎల్గూరి గోవిందు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కల్లుగీత వృత్తిలో ప్రమాదాల నివారణకు ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. టాడి కార్పొరేషన్ ఉద్దేశం వృత్తిలో ఆధునీకరణ పద్ధతులు తీసుకురావడం, ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం కానీ నిధుల కేటాయింపు సరిగా లేకపోవడంతో ఆ పని చేయడం లేదన్నారు. రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమం కోసం కేటాయించిన డబ్బులతో హైదరాబాదులోని నెక్లెస్ రోడ్ లో నీరా కేఫ్ నిర్మించారని పేర్కొన్నారు. ఇది రాష్ట్ర గీత కార్మికులందరి ఆస్తి అన్నారు. ఇది టూరిజం శాఖ ఆధీనంలో ఉండడం ఏంటని ప్రశ్నించారు. వెంటనే టాడీ కార్పొరేషన్ కు అప్పగించాలని ప్రభుత్వాన్ని కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోనీ నందనంలో కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి తెచ్చిన యంత్రాలు, కట్టిన భవనం నిరుపయోగంగా ఉంటుందన్నారు. దీనిని వెంటనే పునరుద్ధరించాలన్నారు. ప్రతి జిల్లాలో నీరా, తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు పెట్టి యువతీ యువకులకు ఉపాధి కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలోని వృత్తి చేసే వారందరికీ ప్రమాద నివారణకు సేఫ్టీ కిట్టులు త్వరగా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై అవగాహన కల్పించేందుకు కల్లుగీత కార్మిక సంఘం కృషి చేస్తుందన్నారు. డిసెంబర్ లో గీత కార్మికులతో సూర్యాపేట జిల్లా సదస్సు జరుగుతున్నదని తెలిపారు. ఈ తొమ్మిది నెలల కాలంలో వృత్తిలో



ప్రమాదం జరిగిన వారికి ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా డబ్బులు 8 కోట్లు వెంటనే ఇవ్వాలని, 560 జీవో ప్రకారం ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని , కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని తీర్మానించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు ,జిల్లా ఉపాధ్యక్షులు అబ్బగాని బిక్షం, తుమ్మల సైదయ్య, గుణగంటి కృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి ఉయ్యాల నగేష్, బత్తుల జనార్దన్ ,జేరిపోతుల కృష్ణ ,బట్టిపల్లి నాగ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండను అన్ని రంగాల్లోనూ ప్రథమ స్థానంలో నిలపాలి

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నల్గొండ జిల్లాను అన్ని రంగాలలో మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నూతన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ని కోరారు. నల్గొండ జిల్లా నూతన కలెక్టర్ గా సోమవారం బాధ్యతలు తీసుకున్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ఉదయం నల్గొండ జిల్లా కేంద్రంలోని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి క్యాంప్ కార్యాలయానికి వెళ్లి మర్యాదపూర్వకంగా



మంత్రిని కలిశారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సైతం మంత్రిని క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా కలెక్టర్, ఎస్పీలతో వివిధ అంశాలపై చర్చించారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, వాటి ప్రాధాన్యతలు, తన శాఖ రోడ్లు భవనాల తోపాటు, ప్రస్తుతం ప్రాధాన్య కార్యక్రమాలైన ధాన్యం సేకరణ, తదితర అంశాలపై మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలను పకడ్బందీగా అమలు చేయడమే కాకుండా, అన్ని అంశాలలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా మంత్రి జిల్లా కలెక్టర్ ఎస్పీలకు సూచించారు.

బడిలోకి వలసకూలీల పిల్లలు

నవతెలంగాణ- చిట్యాల

పట్టణ సమీపంలోని హనుమాన్ ఇండస్ట్రీస్ లో పని చేసేందుకు బీహార్ నుంచి వచ్చిన వలస కూలీలు వచ్చారు. వారి పిల్లలను పాఠశాలల్లో చేర్పించకుండా అక్కడే మిల్లు వద్ద ఉండడం చూసి ఆ రైస్ మిల్లు యజమాని స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తేరేటిపల్లి హనుమంతు ఐదుగురు పిల్లలను మంగళవారం చిట్యాల ప్రాథమిక పాఠశాల లో చేర్పించారు. వారికి బ్యాగులు ,నోటు పుస్తకాలు, ప్లేట్లు అందజేశారు. వారి విద్యకు అవసరమయ్యే విద్యా సామగ్రిని తానే



అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి సత్తయ్య, ఉపాధ్యాయులు బాదం బిక్షపతి ,యానాల సరిత ,కంచరకుంట్ల సుధాకర్ రెడ్డి, శారద ,వెంకటేశ్వర్లు ,పుష్పలత తదితరులు పాల్గొన్నారు.



మహేశ్‌కు ఇండియన్ సేవ పురస్కారం ప్రదానం

నవతెలంగాణ-చండూరు

మున్సిపాలిటీకి చెందిన నాంపల్లి మండలంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, దామెరలో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్త గురిజ మహేష్‌కి యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ స్థాపకులు బాలు ఐపీస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ చేతులమీదుగా ఇండియన్ సేవ పురస్కారంను పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ, హైద్రాబాద్‌లో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు రావడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ సామాజిక సేవా సంస్థల స్థాపకులు,సామాజిక సేవా కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు భరోసా వెంటనే ప్రకటించాలి

నవతెలంగాణ-మునుగోడు



రైతుల పెట్టుబడి సాయం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసాను వెంటనే ప్రకటించాలని తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పన్నాల గోపాల్ రెడ్డి ,గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ డిమాండ్ చేశారు . మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ సభ్యత్వ నమోదు కార్యాక్రమంలో వారు మాట్లాడారు. ఏండ్ల తరబడి నుండి ఉద్యోగులు ఎదురు చూస్తున్న పెండింగ్ డీఏలను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పడినప్పటి నుండి ప్రజల పక్షాన ఉండి ప్రతిపక్ష నేతగా ప్రజల ఆకాంక్షలు నెరవేర్చుటకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చిన తెలంగాణ జన సమితి కి ప్రజా ఆదరణ పెరిగిందన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం అన్ని వర్గాల సమూహాలు, ఉద్యమకారులతో కలిసి ఎప్పటిలాగానే పని చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాల్గ యాదయ్య,కట్ల జగన్నాథం, పప్పుల సుదర్శన్, పి.రాములు పాల్గొన్నారు.

ట్రస్మా డివిజన్ నూతన కార్యవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మిర్యాలగూడ

ట్రస్మా మిర్యాలగూడ పట్టణ ,డివిజన్ నూతన కార్యవర్గాన్ని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అభినందించారు. ట్రస్మా పట్టణ అధ్యక్షులుగా బొడ్డుపల్లి వరప్రసాద్, కార్యదర్శిగా ఓరుగంటి శ్యాంసుందర్, కోశాధికారిగా పాశం శ్రీధర్ రెడ్డి, మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులుగా శ్రీ కందాళ శ్రీనివాసచారి, కార్యదర్శిగా కంది మల్ల దామోదర్, కోశాధి కారిగా సాలెం వెంకటేశ్వర్లు ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ,జిల్లా స్థాయి నాయకులు వంగాల నిరంజన్ రెడ్డి, శ్రీరామకవచం నాగరాజు, అలుగుబెల్లి శ్రీనివాసరెడ్డి, కుందూరు శ్యాంసుందర్ రెడ్డి, ముక్కమాల రాం మోహన్, గాదె రవీందర్‌రెడ్డి, రాములు, పి.సాయి శ్రీనివాస్ పాల్గొన్నారు.



నాణ్యమైన ధ్యానానికి మద్దతు ధర

నవతెలంగాణ-బొమ్మలరామారం



రైతులు తమ ధాన్యాన్ని బాగా ఆరబెట్టుకొని, నాణ్యతయుతంగా కొనుగోలు కేంద్రాలకు తెచ్చి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పొందాలని భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మెన్ రేఖ బాబురావు కోరారు.బొమ్మలరామారం మండలంలోని హాజీపూర్, నాగినేనిపల్లి, మేడిపల్లి, మైలారం గ్రామాలలో మంగళవారం దాని కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు.రైతులందరూ దళారుల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వం నిర్వహించే ధాన్యం కొనుగోలుకేంద్రాలలో అమ్ముకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ రాజేష్‌పైలెట్, సింగల్‌విండో చైర్మెన్ గూదె బాల నర్సయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశెట్టి చంద్రశేఖర్,శ్రీనునాయక్,సింగిల్ విండో డైరెక్టర్ మోకు మధుసూదన్‌రెడ్డి, మండల అధ్యక్షులు సింగర్తి మల్లేష్, గ్రామ శాఖ సుర్వి భిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములనాయక్, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, రాంపల్లి మహేష్‌గౌడ్,వెంకటేష్‌గౌడ్,గణేష్, గోవింద్‌గౌడ్, శ్రవణ్, ప్రసాద్‌రెడ్డి, సత్యనారాయణ, లింగం,ఈశ్వర్ పాల్గొన్నారు.

సర్వేకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

- కలెక్టర్ హనుమంతురావు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



సామాజిక, విద్య, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ, కుల అంశాలపై సర్వేకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశం హాలు నందు ఇంటింటి సర్వే కార్యక్రమం ఏర్పాట్లపై మాస్టర్ ట్రైనర్లు, పీపీటీ ద్వారా సర్వే ఏవిధంగా చేయాలన్నది అందరికి అవగాహనా కల్పించారు.సంబంధిత కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర సర్వే నవంబర్‌లో నిర్వహించడం జరుగుతుందన్నారు.మున్సిపల్ పరిధిలో అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించి,అవసరమైన చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్లకు ఆదేశించారు. డిజిటలైజేషన్ కోసం డేటా ఎంట్రీ ఆపరేటర్లను కూడా ఏర్పాటు చేయాలన్నారు.సర్వే నిర్వహణ కోసం ఎమ్యునేటర్లకు సంబంధించిన ప్రత్యేక శిక్షణను ట్రేనర్స్ ఆఫ్ ట్రేనర్స్ ద్వారా ఏర్పాటు సర్వే పనిని వేగంగా, విజయవంతంగా పూర్తి చేయడానికి అత్యుత్తమ ఎమ్యునేటర్లను ఎంపిక చేయాలని, అవసరమైతే అదనంగా ఎమ్యునేటర్లు కూడా సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఈ సర్వే అన్ని ప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తుందని, ఎటువంటి తప్పులు లేకుండా, ఎంత త్వరగా సాధ్యమైతే అంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్ ,జిల్లా ముఖ్య కార్యనిర్వాహక అధికారి శోభారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి,ఎంపీడీఓ,మున్సిపల్ అధికారులు,ఏఎస్ఓ,ఎంపీఎస్, టీచర్స్ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన చైతన్య మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-తుర్కపల్లి



యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన హనుమంతురావును మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఐనాల చైతన్య మహేందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.అనంతరం పలు సమస్యల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో రుస్తాపూర్ మాజీ ఎంపీటీసీ ధనావత్ మోహన్‌బాబునాయక్, తిరుమలాపూర్ ఉపసర్పంచ్, సముద్రాల వెంకటేష్, భువనగిరి నవభారత్ యూత్ ప్రెసిడెంట్ కరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే సామేలును స్థాయిలేని వాళ్లు విమర్శించడం హాస్యాస్పదం'

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్‌లో కొంత మంది ఇంకా మాజీ శాసనసభ్యుడు కిషోర్ భజన ముసుగులోని బతుకుతున్నారని, వారికి



నిజంగా స్థానిక ఎమ్మెల్యే మందులు సామేలు చేస్తున్న అభివృద్ధిని చూడలేని అంధ భక్తులు కిషోర్‌కు, సామేలుకు పోలికల చేస్తూ విమర్శించడం వారి అవివేకానికి నిదర్శనమని యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్ ఆరోపించారు.మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.52 వేల ఓట్ల మెజార్టీతో ఓడగొట్టాక గాదరి కిషోర్ కే కాదు వారి అంధభక్తులకు కూడా మతి భ్రమించి మాట్లాడుతున్నారని, టీఆర్ఎస్ పాలనలో తుంగతుర్తి నియోజకవర్గంలో నికార్సైన ఉద్యమకారులుగా ప్రతి గ్రామంలో దిమ్మలపై తెలంగాణ రాష్ట్ర సమితి జెండాలను ఎగురవేస్తే 14 ఏండ్లు జెండా మోసిన సామేలను అగౌరవ పరిచి సంచులు మోసిన కిశోర్‌కు టికెట్ ఇచ్చుకుని 2000 ఓట్లు మెజార్టీతో రెండు మార్లు గెలిచినా ఆ గెలుపు వెనుక ఉన్న మర్మం ప్రతి ఒక్కరికీ తెలుసన్నారు. కిషోర్ కేసులు ఎక్కడినుంచి పెట్టుకున్నాడు.. అది కూడా త్వరలోనే అది కూడా బయటకు వస్తుందన్నారు.తిరుమలగిరిలో యూత్ ఇంటిగ్రేటెడ్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోత్కూర్ కి డిగ్రీ కళాశాల, 30 పడకల హాస్పిటల్, బస్ డిపో, కొత్త బిడ్జిల ఏర్పాటుతో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే సామేలను విమర్శించడం మాని చేస్తున్న అభివృద్ధిని చూసి మాట్లాడాలని కోరారు.

ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై ఎమ్మెల్యే నిర్లక్ష్య వైఖరి

- అఖిలపక్ష కమిటీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

గతేడాది జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆలేరు రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయిస్తానని, ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రకటించిందని ఆలేరు మండల కేంద్రంలో మంగళవారం అఖిలపక్ష కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచార సభలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆలేరు రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తామని ప్రకటించారని ఎమ్మెల్యేగా బీర్ల ఐలయ్య గెలిచిన తర్వాత పలుసార్లు మీడియా సమావేశాల్లో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారని తెలిపారు. బీర్ల ఐలయ్య ఎమ్మెల్యేగా గెలిచి దాదాపు 11 నెలలు అవుతుందన్నారు.రెవెన్యూ డివిజన్ కు సంబంధించిన అధికార ప్రకటన రాలేదని చెప్పారు.ఎమ్మెల్యే నుండి ఎలాంటి స్పందన లేదని,ఎన్నికలలో ఓట్ల కోసం హామీలు ఇచ్చి గెలిచిన తరువాత హామీలను గాలికి వదిలేస్తున్నారని ఆరోపించారు.ఎమ్మెల్యే కి ఓట్ల మీద ఉన్న శ్రద్ధ అభివృద్ధి మీద లేదనడానికి ఇది నిదర్శనమని చెప్పారు.అఖిలపక్ష కమిటీ సమావేశం లో ఆలేరు రెవెన్యూ



డివిజన్ ఏర్పాటుపై ఎమ్మెల్యే నిర్లక్ష్య వైఖరి ఖండిస్తున్నామన్నారు. ఆలేరు అభివృద్ధి జరగాలంటే, ఒక్క రెవిన్యూ డివిజన్ ఏర్పాటు తప్ప వేరే అవకాశం లేదని చెప్పారు.రెవెన్యూ డివిజన్ కొరకు ఐదేండ్ల నుండి అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ఎన్నో ఉద్యమాలు నిర్వహిస్తున్నా ఫలితం లేదన్నారు.గతంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి రెవెన్యూ డివిజన్ పై అధికార ప్రకటన చేసి ఆలేరు ప్రజలను మోసం చేయడం జరిగిందని, ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో ఉండాల్సిన కొన్ని ప్రభుత్వ కార్యాలయాలు వేరే ప్రాంతానికి తరలించారని తెలిపారు. ఆలేరు అసెంబ్లీ నుండి పోటీ చేసి గెలిచిన తర్వాత ఆలేరు భ్రష్టు పట్టిస్తున్నారని,ఇది చాలా దారుణమైన విషయమాని,ఇప్పటికైనా ఎమ్మెల్యే వెంటనే స్పందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఆలేరు రెవెన్యూ డివిజన్ గా అధికార ప్రకటన చేయించాలని ఈ ప్రకటనలో డిమాండ్ చేశారు. లేని పక్షంలో త్వరలో ఉద్యమ కార్యచరణ ప్రకటించి, ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పసుపునూరు వీరేశం, కో కన్వీనర్ రాచకొండ జనార్ధన్, చెక్క వెంకటేష్,మొరిగాడి చంద్రశేఖర్, ఎండి సలీం, బాంబేరవి ,కామటికారి అశోక్ ,కమిటీ సభ్యులు ఉప్పలయ్య, కళ్ళపు అడవయ్య,పంగ రవి, జల్లే మల్లేష్, బెజాడికుమార్, బేతి కృష్ణహరి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి

- సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు గింజల అప్పిరెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

జర్నలిస్టు లకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని ఐజేయు జిల్లా ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు గింజల అప్పిరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. రెండు రోజుల క్రితం హుజూర్నగర్ నియోజకవర్గ పాలకీడు మండల కేంద్రం జాన్ పహాడ్ దర్గా వద్ద జర్నలిస్టు 6టీవీ రిపోర్టర్ సందీప్ పై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధి గా పని చేస్తున్న జర్నలిస్టులకు రక్షణ కల్పించడం ప్రభుత్వం భాధ్యత అన్నారు. హత్యా యత్నానికి పాలపడ్డ నిందితుల ను కఠినం గా శిక్షించాలని డిమాండ్ చేశారు.

రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

నవతెలంగాణ- దేవరకొండ



రాజకీయాలకతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు పంపిణీ చేయడం ప్రజా ప్రభుత్వ పాలన లక్ష్యం అని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలం, పట్టణానికి చెందిన 90 మంది లబ్దిదారులకు కోటి రూపాయల విలువ గల కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ, అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.నియోజకవర్గంలో విలువలతో కూడిన రాజకీయాలను చేస్తూ అభివృద్ధిలో పరుగు పెట్టించడం జరుగుతుందని తెలిపారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ,నూతన పెన్షన్ లబ్దిదారుల ఎంపిక తో పాటు అర్హులందరికీ రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నర్సింహా, ఆర్డీఓ ఎస్. రమణారెడ్డి , తహసీల్దార్ సంతోష్ కిరణ్, సిరాజ్ ఖాన్,సీపీఐ పల్లా నర్సింహా రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్, మాజీ ఎంపీపీలు జాని యాదవ్,భవాని పవన్ కుమార్, దొంతినేని వెంకటేశ్వర్ రావు, జీవన్ రెడ్డి, కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, సాయి రాథోడ్, అశోక్,బాబు రామ్‌నాయక్ పాల్గొన్నారు.

బస్సులు ఆపాలని ధర్నా

నవతెలంగాణ-మిర్యాలగూడ



పాఠశాలలు, కళాశాలలు వద్ద బస్సులు ఆపాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘండివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జగన్ నాయక్, కుర్ర సైదా నాయక్ మాట్లాడుతూ మారుమూల గ్రామాల నుంచి స్థానిక ప్రభుత్వ జూనియర్ ఉన్నత పాఠశాలలో వేలాది మంది విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. స్కూల్ కళాశాలకు వచ్చే సమయంలో స్కూల్ ఎదుట బస్సు ఆపకపోవడంలో విద్యార్థి ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా మండలంలోని అవంతిపురం బాలుర వసతి గృహం వద్ద బస్సులు ఆపాలని కోరారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా విద్యాసంస్థల ముందు బస్సులు ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీను నాయక్ ,దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న ,సూర్య, వెంకటేష్ అఖిల్ ,కిరణ్,న్యూమాన్, నగేష్, ఉపేందర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

బొల్లేపల్లి కాలువలపై ప్రత్యేక దృష్టి పెట్టిన ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు

- మార్కెట్ కమిటీ చైర్మెన్ కనుకుంట్ల రేఖ బాబురావు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్
బొల్లెపల్లి కాలువపై జరుగుతున్న సర్వే పనులను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కానుకుంట్ల రేఖ బాబురావు పరిశీలించగా, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకుపోవడంతో రైతుల కోసం బొల్లిపల్లి కాలువ కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా రేఖ బాబురావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం, నీళ్లు, నిధులు, నియామకాల కోసం సాధించుకున్నప్పటికీ గత ప్రభుత్వ దోపిడీ, అన్యాయం, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రజాపాలనలో తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చడానికి నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నప్పటికీ, గత ప్రభుత్వ హయాంలో నియోజకవర్గాలన్ని అన్ని రకాలుగా వెనకబడి ఉన్నాయన్నారు.ముఖ్యంగా భువనగిరి నియోజకవర్గం అన్ని నియోజకవర్గాలతో పోటీపడుతూ ముందు వరుసలో నిల బెడుతున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజవర్గ ప్రజల, రైతుల, కష్టా, నష్టాలు తెలుసుకొని వారి సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న భగీరథుడు, రైతు సంక్షేమసారథి, నిరంతరం ప్రజా సేవకి తపిస్తూ, బొల్లేపల్లి గ్రామ ప్రజల చిరకాల స్వప్నమైనా పెద్ద కాలువ పనులకు స్వీకారం చుట్టి, ఆ పనులు విజయవంతంగా చేయడానికి కృషి చేస్తున్న భువనగిరి ఎమ్మెల్యేకు గ్రామ ప్రజల తరపున, కాంగ్రెస్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మద్ది బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీటీసీ గడ్డమీద చంద్రకళ వీరస్వామి సిరివెనుకుంట మాజీ సర్పంచ్ పడాల అనిత వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ముక్కిడి బాలయ్య, గోదా మల్లేష్‌గౌడ్, సిరివెనకుంట గ్రామ శాఖ అధ్యక్షులు ప్రభాకర్ గోపాల్, యూత్ కాంగ్రెస్ నాయకులు కనకుంట్ల కొండల్, గుండుకృష్ణ, మాద సత్యనారాయణ, చిన్నపాక బాలస్వామి, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు

నవతెలంగాణ-మిర్యాలగూడ
నాయీ బ్రాహ్మణుల కుల దైవమైన ధన్వంతరి జయంతి వేడుకలను మంగళవారం మిర్యాలగూడ సుందర్ నగర్‌లోని నాయీ బ్రాహ్మణ సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి అలగడప గిరిధర్ మాట్లాడుతూ నూతన భవనాన్ని ఏర్పాటు చేసుకోవడానికి అందరి సహకారం ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ నాయి బ్రాహ్మణ పెద్దలు,గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు రాయించు నరసింహ స్వామి,వెంకట్,వెంకటయ్య,నెమ్మికంటి నరసింహ,వెంకన్న, శ్రీకాంత్, సత్యనారాయణ,నగేష్, వీరయ్య,కిట్టు, కిరణ్,సైదులు,లింగయ్య,పాండు, పట్టణ నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

3న బీసీ గర్జన ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ
నవంబర్ 3న మిర్యాలగూడలో జరిగే బీసీ గర్జనను విజయవంతం చేయాలని బీసీ జేఏసీ నాయకులు తమ్మడపోయిన అర్జున్, కోల సైదులు ముదిరాజ్ దాసర జయరాజు కోరారు. మంగళవారం స్థానిక జ్యోతిరావు పూలే భవనంలో ఆ సంఘం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వానే మాట్లాడుతూ నియోజకవర్గంలో సుమారు 1,60,000 మంది బీసీ బంధువులు ఉన్నారు కనీసం 30 వేలకి తగ్గకుండా ప్రయత్నం చేయగలరని సభను సక్సెస్ చేయటానికి మీ వంతు పాత్ర పోషించాలని కోరారు ఈ సభకు శాసన మండలి సభ్యులు తీన్మార్ మల్లన్న, ఆర్.కృష్ణయ్య, నేతి విద్యాసాగర్, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు మేకపోతుల నరేందర్ గౌడ్, తదితరులు హాజరు కానున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం లో సత్యనారాయణ గారు పున్న రాములు, ఆధారం మురళి చేగొండి మురళి యాదవ్ ఇరుగు దిండ్ల గోవింద గంగుల బిక్షం ఈశ్వర చారి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

కొరటికల్ గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

- గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే , ఎంపీకి కృతజ్ఞతలు తెలిపిన బీరప్ప



నవతెలంగాణ -మునుగోడు
మండలంలోని కొరటికల్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామంలోని ప్రజలంతా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కాంగ్రెస్ మండల నాయకులు మందుల బీరప్ప కోరారు . మంగళవారం ఆ గ్రామానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్ రెడ్డి నిధులతో వీధిలైట్లు ఏర్పాటుకు లక్ష రూపాయలు మంజూరు కావడంతో వీధిలైట్లు స్తంభాలకు బిగించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని నెలకొన్న సమస్యను పరిష్కరించుకునేందుకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తే పరిష్కారం చేసేందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు , వీధిలైట్ల కోసం నిధులు మంజూరు చేసిన ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దండు లింగస్వామి,ఆరకంటి పాపయ్య , కోతాటి బుచ్చయ్య ,బొడ్డుపల్లి వెంకన్న,మందుల స్వామి, అద్దంకి రామలింగం,వల్లూరి యాదయ్య,బొల్లం శ్రీను, బొల్లం యాదగిరి,పాలించ సైదులు, ఓర్సు వెంకన్న, బొడ్డుపల్లి నరసింహ,పరకాల మల్లేష్, బల్ల ప్రవీణ్, గుండ్ల శివ,దండు నరసింహ,కూతాటి నాగార్జున, భీమనపల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను అభినందించిన సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-మోత్కూర్
హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో మంగళవారం సీఎంఎనుముల రేవంత్‌రెడ్డిని, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేయబోతున్న మూసీ ప్రక్షాళన–మూసీ పునర్జీవం కార్యక్రమానికి మద్దతుగా తుంగతుర్తి నియోజకవర్గ ప్రజానీకం వేలాదిమందిగా తరలివచ్చి విజయవంతం చేసినందుకు కృషిచేసిన ఎమ్మెల్యే మందుల సామేలును సీఎం అభినందించారు.



వచ్చే జనవరి నుండి వార్షిక ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ

- ఈనెల 28 నుండి వచ్చేనెల 29 వరకు అభ్యంతరాల స్వీకరణ
- నవంబర్ 9, 10 తేదీలలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు

తుది ఓటరు జాబితాను జనవరి 6న ప్రచురిస్తాం

- జిల్లాలో 1812 పోలింగ్ కేంద్రాలు,1502203 మంది ఓటర్లు

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్
కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 1 జనవరి 2025 తేది ఆధారంగా వార్షిక ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణపై కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం తో పాటు, ఆర్డిఓ, ఎంఆర్ఓ కార్యాలయాలు, అన్ని పోలింగ్ కేంద్రాలలో ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించడం జరిగిందని తెలిపారు. ఈ జాబితాపై ఈనెల 29 నుండి వచ్చే నెల 28 వరకు అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని వెల్లడించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం పై నవంబర్ 9 ,10 తేదీలలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, ఆ రోజు బిఎల్ ఓలు వారి వారి పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉండి కొత్త ఓటరు నమోదు, ఓటరు జాబితాలో తొలగింపులు, తప్పొప్పులను సవరించేందుకు అవసరమైన ఫారాలను స్వీకరిస్తారని తెలిపారు. ఓటరు జాబితా పై వచ్చిన అభ్యంతరాలను డిసెంబర్ 24 లోగా పరిష్కరించడం జరుగుతుందని, తుది ఓటరు జాబితాను 6 జనవరి 2025 న ప్రచురించడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. ముసాయిదా ఓటరు జాబితా వివరాలను జిల్లా కలెక్టర్ వెల్లడిస్తూ జిల్లాలో 1812 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, 740 971 మంది పురుష ఓటర్లు, 7,61105 మహిళ ఓటర్లు,127 మంది ట్రాన్స్ జెండర్ ఓటర్లు, మొత్తం 1502203 మంది ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. 551 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని వెల్లడించారు. 18 సంవత్సరాలు పూర్తయి అర్హత ఉన్న వారు నూతన ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు ఫారం 6 లో నమోదు చేసుకోవచ్చని, చనిపోయిన వారు, శాశ్వతంగా వలస వెళ్లినవారి పేర్లను జాబితా నుండి తొలగించేందుకు ఫారం 7 లో దరఖాస్తు చేసుకోవాలని, జాబితాలో తప్పులను సరిచేసుకునేందుకు ఫారం 8 లో దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు.



టీఎస్‌యూటీఎఫ్ మండల మహాసభ

నవతెలంగాణ- చింతపల్లి
చింతపల్లి క్రాస్ రోడ్‌లోని నాగార్జున హైస్కూల్‌లో మంగళవారం టీఎస్‌యూటీఎఫ్ మండల మహాసభ మండల శాఖ అధ్యక్షులు జింకల సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘ జిల్లా కోశాధికారి నర్రా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ తక్షణమే ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర సాంస్కృతిక కన్వీనర్ నల్ల నర్సింహ మాట్లాడుతూ అందరికీ సమానమైన నాణ్యమైన విద్య అందించాలంటే అది ప్రభుత్వ బడుల లోనే సాధ్యమవుతుందన్నారు. జిల్లా కార్యదర్శి గేర నరసింహ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు వేగవంతంగా పూర్తి చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో అలుగుబెల్లి నర్సిరెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ఎన్‌రోల్‌మెంటుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అనంతరం నూతన మండలశాఖ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా కాశిరెడ్డి కృష్ణారెడ్డి ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి కోట్ల యాదగిరి గారు వ్యవహరించారు. చింతపల్లి మండల ప్రధాన కార్యదర్శి ఎన్. ఏడుకొండలు ప్రధాన కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు. చింతపల్లి మండల శాఖ అధ్యక్షులుగా సిలువేరు నారాయణ ,ప్రధాన కార్యదర్శిగా ముసుగు ఆనంద్ బాబు, ఉపాధ్యక్షులుగా బుడిగపాక వెంకటేశం,మహిళా ఉపాధ్యక్షురాలుగా మెట్టు స్వర్ణకుమారి కోశాధికారిగా ఇరిగి స్వామి మండల కుటుంబ సంక్షేమ నిధి కన్వీనర్ గా కొండ్ర పల్లి మోహన్ మహిళా కన్వీనర్ గా కే.శశిరేఖ ఏకగ్రీవంగా,ఎన్నికయ్యారు. జిల్లా ప్రతినిధులుగా ఎర్ర శ్రీరాములు, దొడ్డి సుందరయ్య, దేవకుమార్, గనిమల్ల శ్రీరాములు, వై. హనుమంతు, చిన్న వెంకటేశ్వర్లు, కిషన్ లాల్, సిహెచ్. స్వర్ణకుమారి, టి.మంజుశ్రీ, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా దొడ్డి నరసింహ, అకాడమిక్ కన్వీనర్ గా వి.శివలీల, వాయిస్ ఆఫ్ తెలంగాణ కన్వీనర్ గా టి. క్రాంతి, క్రీడల కమిటీ కన్వీనర్ గా తస్లీమ్ , సాంస్కృతిక కమిటీ కన్వీనర్ గా ఎస్ .కే.సులేమాన్, కార్యదర్శులుగా రవీందర్ రెడ్డి పిజిటి,శ్రీపతి వాసవి ఎస్ఓ, భద్రావతి ,యాదమ్మ, ప్రేమలత, వి నాగరాజు,సుమతీ, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సెమినార్ కరపత్రం విడుదల

నవతెలంగాణ -మిర్యాలగూడ రూరల్
నవంబర్ 7 హైదరాబాద్ బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎంసీపీఐయూ, ఎంఆర్‌పి జాతీయ కమిటీల ఆధ్వర్యంలో జరిగే జాతీయ సెమినార్ కరపత్రాలను మంగళవారం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వస్కుల మట్టయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలో ఉన్న అన్ని స్వతంత్ర ప్రభుత్వ వ్యవస్థలను నిర్వీర్యం చేసేందుకు కంకణం కట్టుకుందన్నారు. కేంద్ర పాలకుల వ్యతిరేక విధానాలకు వామపక్ష పార్టీలు ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు. మతోన్మాద పాసిస్ట్ కార్పోరేట్ శక్తుల ప్రమాదం. వామపక్ష కమ్యూనిస్టు శక్తుల కర్తవ్యం అనే అంశంపై సెమినారు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి వి సైదమ్మ. సహాయ కార్యదర్శి కాశి. హరీష్. భరత్. మురళి. మౌనిక. రవి. రమేష్ పాల్గొన్నారు.

స్నేహితునికి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-కోదాడరూరల్
చిన్ననాటి స్నేహితుడు పాతకొట్ల వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతిచెందడంతో మిత్రులు ముందుకు వచ్చి రూ.22 వేలు మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. 1990–1991 విద్యాసంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు తన స్నేహితుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు గాను ఆర్థిక సహాయం అందజేశారు. మృతుడి పిల్లలు చదువుకునేందుకు భవిష్యత్తులో కూడా తమ వంతు సహాయం అందిస్తామన్నారు. వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాతకొట్ల నాగేశ్వరరావు, గుడ్డు హుస్సేన్, వట్టికూటి వెంకటేశ్వర్లు, కాసాని ఉపేందర్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో పూజకు సన్మానం

నవతెలంగాణ- మునుగోడు
మునుగోడు మండల అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహించిన కే .పూజ పదోన్నతి పై సంగారెడ్డి జిల్లా ఏపిడిగా వెళ్తున్న సందర్భంగా మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆమెను ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రతి అధికారి బాధ్యతయుతంగా పనిచేసినప్పుడు మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ ,మునుగోడు ఇంఛార్జి ఎంపిడిఓ మేకల విజయ భాస్కర్ , గుర్రంపోడు మండలం సీనియర్ అసిస్టెంట్ నాతల వెంకట్రమణా రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మనీదీప్, పంచాయతి రాజ్ ఏఈ సతీష్ రెడ్డి,ఏపియం దాసరి మైసస్వ్య రావు,ఏపిఒ ఇండ్ల నాగరాజు,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, పంచాయతి కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

- మెప్మా స్టేట్ మిషన్ కోఆర్డినేటర్ ప్రసన్నకుమార్

నవ తెలంగాణ -నకిరేకల్
మహిళలు స్వయం ఉపాధితో లాభాలు పొందేందుకు రుణాలు మంజూరు చేస్తుందని మెప్మా స్టేట్ మిషన్ కోఆర్డినేటర్ ప్రసన్నకుమార్ పేర్కొన్నారు మంగళవారం నకిరేకల్ పట్టణంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన పుడ్డు ప్రాసెసింగ్ యూనిట్లను మునిసిపల్ కమిషనర్ బాలయ్యతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు తీసుకున్న రుణాలను వృధా చేయకుండా వ్యాపారాలు నిర్వహించి లాభాలు పొందాలని ఆకాంక్షించారు. అనంతరం వ్యాపార లావాదేవీలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ శివాజీ, మెప్మా ఏడిఎంసి పద్మ, డి ఈ ఓ భార్గవ స్వామి, ఆర్పీలు, అధ్యక్షురాలు, సంఘం బంధం, సంఘ సభ్యులు, యూనిట్ నిర్వాహకులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద భిక్షమయ్యగౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కొలనుపాక గ్రామ శాఖకు చెందిన కారింగుల స్వాతి, పత్తి సాయిలు, సంపతి శ్రీపతి రాజు, జగ్గారాజు వెంకటేశ్వర రాజు కుటుంబాలకు 50 కిలోల చొప్పున బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జంగస్వామి,పీఏసీఎస్ డైరెక్టర్ ఆరే మల్లేష్‌గౌడ్, విద్యార్థి విభాగం అధ్యక్షులు మామిడాల భానుచందర్,తేరాల శంకర్,అమ్మగారి క్రాంతి,బొసెట్టి రాజు,రాజబోయిన కొండల్‌యాదవ్,సొంటెం ప్రవీణ్,కుమ్మరిండ్ల అంజయ్య,చీర బోయిన నరేష్,బెదరబోయిన శంకరయ్య కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభల ద్వారానే ఇందిరమ్మ కమిటీలు ఎన్నుకోవాలి

నవతెలంగాణ-రాజపేట

గ్రామసభల ద్వారానే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కమిటీలు ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు.మంగళవారం ఆయన స్థానికంగా మాట్లాడారు.ఇందిరమ్మ ఇండ్లు నిజమైన నిరుపేదలకు దక్కాలంటే గ్రామసభల ద్వారానే కమిటీల ఎన్నిక ఉండాలని డిమాండ్ చేశారు. పేరుకు మాత్రం ఇందిరమ్మ కమిటీలు వాటిలో కాంగ్రెస్ వాళ్లనే ఎంపిక చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ గౌడ్, వీరేశం, జస్వంత్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

అఖిలపక్ష నాయకులను కమిటీ సభ్యులుగా నియమించాలి

నవతెలంగాణ-మోత్కూర్

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల కమిటీలో అఖిలపక్ష నాయకులను కమిటీలో సభ్యులుగా నియమించాలని బీజేపీ మండల అధ్యక్షులు దీటి సందీప్ అన్నారు.మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి ఇండ్లు ఉండాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద మూడు లక్షల కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ఇది మరిచి తెలంగాణ ప్రభుత్వం తమ పార్టీకి సంబంధించిన నాయకులను ఆ కమిటీలు సభ్యులుగా చేర్చలేదన్నారు.

పేద ప్రజల అభివృద్ధికై కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమపథకాలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పేద ప్రజల అభివృద్ధికై కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని బీజేపీ ఆలేరు మండల అధ్యక్షులు పూజారి కుమారస్వామి అన్నారు.మంగళవారం ఆలేరు మండలంలోని కందిగడ్డతండా గ్రామంలో ఆ పార్టీ సభ్యత్వ నమోదును ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు భోగ శ్రీనివాస్, నాయకులు , కేతవత్ వీరయ్య నాయక్, లకావత్ సునీత కృష్ణమూర్తి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ అభయ కేసులో సీబీఐ సత్వరమే దర్యాప్తును పూర్తి చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కోల్‌కత్తా ఆర్‌జీ కార్ ప్రభుత్వాస్పత్రిలో జరిగిన భయానకమైన హత్యాచార ఘటన,కేరళ హేమ కమీషన్ రిపోర్ట్, అయోధ్యలో పారిశుధ్య కార్మికుల పై జరిగిన సామూహిక అత్యాచారం ఘటనలపై సీబీఐతో సత్వరమే దర్యాప్తు చేసి, పూర్తి న్యాయం చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్దన్,ఆలేరు స్థానిక మమత హాస్పిటల్ డాక్టర్ హెచ్.సౌజన్యవిజయ హాస్పిటల్ డాక్టర్ సీ.హెచ్.సూర్యతేజ, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు స్పష్టం చేశారు.ఆలేరు మండల కేంద్రంలో మంగళవారం అత్యాచార, హత్య ఘటనలపై అంబేద్కర్ విగ్రహం వద్ద బ్యానర్లు చేతబూని నిరసన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.పూజ,మలిపెద్ది భాస్కర్,మమత హాస్పిటల్ స్టాఫ్ పద్మ, నాగలక్ష్మి, కావ్య,విజయ హాస్పటల్ స్టాఫ్ సీనియర్ సిస్టర్ ముద్దేపాక రాణి,ఎం.రాధిక, పి. యేసుపద్మ,అభిరామ్, సీ.హెచ్.వంశీ, డి.సంజయ్, రేణుఖ,అర్పిత నర్సింగ్ హోం స్టాఫ్ కమటం భావన, గ్యార స్నేహ, ఆలేటి తేజ, వస్పరి కీర్తన, సుప్రత,భవ్య,స్పందన, మౌనిక, ఏఐకేఎంఎస్ నాయకులు ఇక్కిరి సహదేవ్, వంగాల నర్సింహారెడ్డి, పీడీఎస్‌యూ నాయకులు ఆర్.ఉదయ్, పాకాల నరేష్,ఇరుగదిండ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మల్లెపాక లక్ష్మణ్, కుమార్తె మధు శ్రీ మృతి చెందగా కాంగ్రెస్ నాయకులు పూలమాలలేసి నివాళులర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డా జి.లక్ష్మీనరసింహారెడ్డి, ఇందిరానగర్ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం సోమనర్సయ్య, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి,బద్దం నాగార్జున్‌రెడ్డి, ఆవిశెట్టి స్వామి,అయాజ్,గడ్డం లక్ష్మణ్ నర్సయ్య,చిప్పలపల్లి రమేష్, కందుకూరిమురళి,జంగాసైదులు ,గడ్డం రమేష్ చిప్పాలపల్లి సామేలు,గడ్డం వెంకన్న, జిట్ట మల్లేశ్,కందుకూరి అఖిల్ తదతరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణపనులు ప్రారంభం

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలకేంద్రంలోని బస్టాండ్ సమీపంలో మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో డీఎంఎఫ్‌టీ నిధుల ద్వారా మంజూరైన సీసీరోడ్డు నిర్మాణపనులను కాంగ్రెస్‌నాయకులు నమిల కేదారిగౌడ్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, పెద్దలు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో ఆయుష్మాన్ భారత్ కార్యక్రమం

నవతెలంగాణ-బొమ్మలరామారం

బొమ్మలరామారం మండలంలోని మర్యాల గ్రామంలో మంగళవారం అంగన్వాడీ కేంద్రంలో ఆయుష్మాన్ భారత్ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం సూపర్వైజర్ అన్నపూర్ణిసాభేగం అంగన్‌వాడీటీచర్లతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

ఉత్తమ సమర్పకునిగా ఎంజీయూ అధ్యాపకుడు మిర్యాల రమేష్

నవ తెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

యూనివర్సిటీ వహద్ హసిం ఇండోనేషియా వేదికగా జరిగిన 'డిజిటల్ ఎకానమీ అండ్ ఆంత్రప్రెనివర్షిప్ ట్రాన్స్‌ఫర్మేషన్ ట్రెండ్స్ అండ్ స్ట్రాటజీస్ ఫర్ సస్టైనబుల్ గ్రోత్ 'అంశంపై మంగళవారం జరిగిన అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌లో 'అడ్వాన్సింగ్ సస్టైనబుల్ ఉమెన్ ఎంట్రప్రెనేర్‌షిప్ ఇన్ ఇండియా : పాత్ వేస్ టు ఇంక్లూజివ్ గ్రోత్ " అంశంపై పరిశోధన పత్రాన్నిఎంజీయూ అధ్యాపకుడు డా మిర్యాల రమేష్ ఆన్లైన్ ద్వారా సమర్పించారు. ఇనిస్నాజపారా ఆధ్వర్యంలో నిర్వహించిన ఎకనామిక్స్ బిజినెస్ సస్టైనబుల్ కాన్ఫరెన్స్ లో పర్యావరణహితమైన వ్యాపార వాణిజ్య ధోరణులు అంతర్జాతీయంగా నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో ఉత్తమ సమర్పకుడిగా ఆయన నిలిచారు. వివిధ విశ్వవిద్యాలయాల ఆచార్యులు పరిశోధన పత్రాలు సమర్పించారు. తమ సహాధ్యాపకునికి లభించిన అరుదైన గౌరవం పట్ల రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి , ఇతర అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

బయోమెట్రిక్ ,75 శాతం హాజరు తప్పనిసరి

ఎంజీయూ రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలోని కళాశాలలో 75శాతం హాజరు నిబంధనను విధిగా పాటించాలని ఎంజీయూ రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి కళాశాలల ప్రిన్సిపాల్ లకు .సూచించారు మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ హాజరు ఆధారంగానే విద్యార్థులను పరీక్షలకు అనుమతించాలని బయోమెట్రిక్ విధానంలో హాజరును పొందుపరచాలని , విద్యార్థుల యొక్క హాజరును విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు సైతం తెలియపరచాలని సూచించారు.

విద్యార్థులకు ఆయుర్వేదిక్ వైద్యసేవలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో మంగళవారం ఆర్ పి,ఆర్ పి, సోషల్ వెల్ఫేర్ ,రెసిడెన్షియల్ పాఠశాల ,కళాశాలలో విద్యార్థులకు ,ధన్వంతరి మాత జయంతి పురస్కరించుకొని, ఆయుర్వేదిక్ డే, డిపార్ట్మెంట్ అఫ్,ఆయుష్ డైరెక్టర్ పరమేశ్వర్ నాయక్, రవినాయక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆయుర్వేదం పై అవగాహన సదస్సు నిర్వహించారు.ధన్వంతరీ దేవికి ప్రత్యేక పూజలు చేశారు. విద్యార్థులచే యోగాసనాలు చేయించారు. సంపూర్ణ ఆరోగ్యం కొరకు పాటించాల్సిన అంశాల గురించి వివరించారు.167 మంది విద్యార్థులకు ఆయుర్వేద మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయస్ నిర్వాహకులు రమాదేవి, సోషల్ వెల్ఫేర్ ఆర్ పి ఆర్ పి కళాశాల పాఠశాల ప్రిన్సిపల్ వెంకటమ్మ , ఆయుష్ వైద్యులు, సిబ్బంది,అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల ఆపిన సందర్భంగా బీఆర్ఎస్ సంబురాలు

నవతెలంగాణ-మోత్కూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై వేయాలనుకున్న రూ.18,500 విద్యుత్ చార్జీల భారాన్ని ఆపిన సందర్భంగా మండలకేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్ కొణతం యాకుబ్‌రెడ్డి, జిల్లా నాయకులు మర్రి అనిల్‌కుమార్, మంచే గోవర్ధన్,దబ్బేటి శైలజ,మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, సింగిల్ విండో డైరెక్టర్ పద్మారెడ్డి,వార్డ్ అధ్యక్షులు అన్నందాను విద్యాసాగర్,తాటి లక్ష్మణ్,సుధగాని వెంకన్న,జిల్లా యువజన నాయకులు కురెళ్ళ పరమేష్, చౌలైటి నరేష్,మొరిగాల శ్రీను, సోషల్ మీడియా కన్వీనర్ జిట్ట సాయికుమార్,నాయకులు అమరేందర్,కల్వలశోభన్, జంగ నరేష్, అన్నందాసు మచ్చగిరి,చుక్క అశోక్,కురెళ్ల రమేష్,బండెల శ్రీను,దాసరి నరేష్,బుర్ర వెంకన్న,రుద్రపెల్లి గణేష్,తదితరులు పాల్గొన్నారు.

సీడ్ కార్పొరేషన్ కార్యాలయాన్ని నిడమనూరులోనే కొనసాగించాలి

నవతెలంగాణ - నిడమనూరు

మండల కేంద్రంలోని సీడ్ కార్పొరేషన్ కార్యాలయాన్ని నందిపాడ్‌కు తరలించకుండా మండల కేంద్రంలోనే కొనసాగించాలని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నల్లబోతు వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 35ఏండ్లు గా విత్తనాభివృద్ధి సంస్థ మండల కేంద్రంలో కొనసాగడం వల్ల ఎంతో మంది రైతులకు ఉపయోగకరంగా మారిందన్నారు. రెండు వందల మంది సభ్యులు గల ఈ సంస్థ ను మిర్యాలగూడ ప్రాంతం లోని నందిపాడ్ కు తరలించడం ద్వారా అనేక మంది రైతులు తీవ్ర ఇక్కట్లను ఎదురుకోవాల్సి వస్తుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో అప్పటి ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య రైతుల ప్రయోజనాలను దృష్టి లో పెట్టుకొని కార్యాలయాన్ని నందిపాడ్ కు తరలించకుండా ఆపారన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే ఇక్కడ ఉన్న కార్యాలయాలు వేరే ప్రాంతాలకు తరలి వెళ న్నాయని ఇదేనా రైతు ప్రభుత్వం అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మెరుగు రామలింగయ్య, తెలంగాణ ఉద్యమకారుడు మాజీ యూత్ అధ్యక్షులు అన్నీబోయిన కొండల్,గన్నేపాక లక్ష్మణ్,గుండెబోయిన రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదును జయప్రదం చేయండి

నవతెలంగాణ - నిడమనూరు

టీడీపీ సభ్యత్వ నమోదును ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకొని జయప్రదం చేయాలని ఆ పార్టీ నియోజక వర్గ నాయకులు కొక్కు శేఖర్ కోరారు. మంగళవారం మండలం లోని రేగుల గడ్డ గ్రామం లో ఆ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. సభ్యత్వం తీసుకున్న కార్యకర్తల సంక్షేమ కోసం ఐదు లక్షలతో ఇన్సూరెన్స్ సౌకర్యం ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో టీడీపీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బ్రమ్మ రెడ్డి, అశోక్ కుమార్,గిరి, వెంకటేష్, మహేష్,బాలు, పని కుమార్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

ముత్తయ్య మృతి బాధాకరం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

అంజనపల్లి ముత్తయ్య మృతి బాధాకరమని బీఆర్ఎస్ జిల్లా నాయకులు, రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్స్ జిల్లా అధ్యక్షులు కొండమీది గోవిందరావు అన్నారు. మండల పరిధిలోని చెట్ల ముకుందాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అంజనపల్లి ముత్తయ్య అనారోగ్యంతో సోమవారం మరణించగా ఆయన మృత దేహంపై మంగళవారం పార్టీ కండువా కప్పి, పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మిరియాల వెంకటేశ్వర్లు, నాయకులు మిరియాల సతీష్, సురపల్లి సైదులు, కట్టెల జార్జి, కట్టెల వెంకటేశ్వర్లు, గడ్డం వెంకన్న, బెల్లంకొండ వెంకన్న, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

బేతవోలు సబ్ స్టేషన్ పరిధిలో నేడు కరెంటు బంద్

నవతెలంగాణ-చిలుకూరు

బేతావోలు సబ్ స్టేషన్ పరిధిలో నేడు కరెంటు బంద్ చేయడం జరుగుతుందని మండల ఏఈ రామిశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని విలేకరులతో మాట్లాడుతూ బేతవోలు సబ్ స్టేషన్ పరిధిలోని బేతవోలు ఆచార్యుల గూడెం జెర్రీ పోతుల గూడెం చిన్నారి గూడెం పోలేని గూడెం సీతారాం తండా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు కరెంటు నిలుపుదల చేయడం జరుగుతుందన్నారు పైన పేర్కొన్న గ్రామాలలో పవర్ ట్రాన్స్ఫార్మర్ మారుస్తున్నందున అంతరాయం కలుగుతున్నందున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా కోరారు.

పరిశ్రమలలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

పరిశ్రమలలో స్థానిక యువతకు ఉపాధిఅవకాశాలు కల్పించాలని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధు కృష్ణ కోరారు.మండలంలోని కుంట్లగూడెంలో డీవైఎఫ్ఐ గ్రామ మహాసభ మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో వందలాది పరిశ్రమలు ఉన్న స్థానికంగా భూమి,నీరు,గాలిని వాడుకొని ఉపాధి అవకాశాలు కల్పించడంలో పరిశ్రమల యాజమాన్యాలు మాత్రం మొండిచేయి చూపిస్తున్నాయన్నారు. గ్రామాలలో డిగ్రీలు, పీజీలు పూర్తి చేసి ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు.అర్హులైన యువతకు వారందరికీ స్థానిక పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.తదనంతరం డీవైఎఫ్ఐ నూతన కమిటీని ఎన్నుకున్నారు.కుంట్లగూడెం డీవైఎఫ్ఐ గ్రామ అధ్యక్ష కార్యదర్శులుగా గంగాదేవి రాజు,జంగిలి సాయిలును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.16 మందితో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.

సీసీఐ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి



నవ తెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

పత్తి సీసీఐ కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చెరుకు పెద్దులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటను సీసీఐ కేంద్రాలకు పంపించాలని ప్రభుత్వం చెప్తున్నారు కానీ సీసీఐ కేంద్రాలకు రైతులు పత్తి తీసుకొని వెళితే ఏ ఒక్క అధికారి కూడా అందుబాటులో ఉండట్లేదన్నారు. ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకునే పరిస్థితిలో లేదు రైతులు చేన్లు ఏరించుకొని కూలీలకు డబ్బులు చెల్లించే పరిస్థితి ఇబ్బందికరంగా ఉండడం వల్ల రైతులు దళారులకు తక్కువ ధరకు అమ్ముకొని నష్టపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పత్తికి క్వింటాకు 10000 రూపాయలు ఇచ్చి నార్కట్ పల్లి మండలం చౌడంపల్లి లో ఉన్న సీసీఐ కొనుగోలు కేంద్రం వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు దండు రవి, శాఖ కార్యదర్శి దండు నాగరాజు, బుల్లెద్దు సైదులు,శంకర్ శ్రీను, హుస్సేన్, భాష, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు



డాక్టర్ మూసా ఆలీ ఖాన్‌కు కింగ్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు

నవ తెలంగాణ -మిర్యాలగూడ రూరల్

శ్రీ విఘ్నేశ్వర ఆర్ట్ సొసైటీ ఆధ్వర్యంలో యస్.నాని, వి.లక్ష్మీ నేతృత్వంలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో మిర్యాలగూడకు చెందిన ప్రఖ్యాత నటుడు, సామాజిక సేవకుడు డాక్టర్ మూసా ఆలీ ఖాన్ ను ఘనంగా సత్కరించారు. ఆయన చేస్తున్న సామాజిక, కళా, సాంస్కృతిక సేవలను గుర్తిస్తూ ఈ అవార్డును కింగ్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ద్వారా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మూసా అలీ ఖాన్ మాట్లాడుతూ, "ఈ అవార్డు నాపై మరింత బాధ్యతను పెంచింది. మీ అందరి ఆశీర్వాదంతో నేను మరింత సేవ చేస్తూ, కళాకారుడిగా ఎల్లప్పుడూ మీతోనే ఉంటాను," అని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని డాక్టర్ మూసా ఆలీ ఖాన్ కు అభినందనలు తెలియజేశారు.



'ఇచ్చిన ప్రతి హామీనీ అమలు చేయడమే రాజన్న లక్ష్యం'

నవతెలంగాణ -మునుగోడు

నియోజవర్గంలోని ప్రతి గ్రామానికి అభివృద్ధి అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముడుదోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు ఎనలేని కృషి చేస్తున్నారని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్ అన్నారు. మంగళవారం మండలంలోని కోతులారం గ్రామంలో శివాలయం వద్ద ఉన్న బ్రిడ్జి నిర్మాణం కు మూడు కోట్ల పై చిలుకు నిధులు మంజూరు కావడంతో వట్టికోటి శేఖర్ , గ్రామంలోని ప్రజలతో కలిసి పూజా కార్యక్రమం నిర్వహించి , బోర్ వెల్ తో మట్టి సంపులేషన్ చేశారు . ఈ కార్యక్రమంలో మునుగోడు డైరెక్టర్ వట్టికోటి వెంకటేష్ ,కోతులారం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఏపూరి యాదయ్య, ఉపాధ్యక్షులు బుంగమెట్ల సత్తయ్య, మాజీ వార్డు మెంబర్ గుండు రవీందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండు చెన్న కృష్ణయ్య, జాజుల బిక్షపతి, పందుల యాదయ్య, జాల జగన్ కాంగ్రెస్ యువ సైన్యం జాల బచ్చి ప్రసాద్, గుర్జ హరికృష్ణ, జాజుల రమాకాంత్,కర్నాటి వెంకటేష్, కందుల శివశంకర్, వట్టి కోటి ప్రశాంత్,సిద్ధ గొని సాయి, జాజుల స్వామి, ఏపూరి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



ఆయుష్మాన్ భారత్ కార్డును పొందాలి

నవ తెలంగాణ- కొండమల్లేపల్లి

ధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టినటువంటి ఆయుష్మాన్ భారత్ కార్డును పొందాలని జిల్లా డిఎంహెచ్వో డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కొండమల్లేపల్లి పట్టణంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులను తనిఖీ అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపడుతున్నటువంటి ఆయుష్మాన్ భారత్ లో భాగంగా టెలికాం ద్వారా సందేశాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఆయుష్మాన్ భారత్ కార్డును పొందాలని దీని ద్వారా ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయల ఆరోగ్య సేవలు ఉచితంగా అందుతాయని అన్నారు. వీరి వెంట డిప్యూటీ డిఎంహెచ్వో కేశ రవి, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్. ఉషారాణి, సి హెచ్ ఓ సుగుణ బాయ్, రాణి, ఫార్మసిస్ట్ లక్ష్మయ్య, హరీష్ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



పెద్దగూడెం జెడ్పీహెచ్ఎస్‌లో కంటి పరీక్షలు

నవతెలంగాణ -పెద్దవూర

మండలంలోని పెద్దగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆర్బీఎస్ కే నల్లగొండ వారి ఆధ్యర్యలో విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలలో మెడికల్ ఆఫీసర్ రాంబాబు మాట్లాడుతూ సర్వేంద్రియానం, నయనం ప్రధానం శరీరంలోని అన్ని అవయవాలకంటే కన్ను చాలా ముఖ్యం అని తెలిపారు. కంటి చూపులేకుంటే లోకం అంతా అంధకారమే అని అన్నారు. కంటి చూపు బాగా వుండాలంటే విద్యార్థులు ఎక్కువగా ఏ-విటమిన్ కలిగిన బొప్పాయి,పాలు, ఆకుకూరలు, చిరు ధాన్యలు, తీగజాతి కూరగాయలు, పప్పు,గుడ్లు మొదలైన సమతుల్యం కలిగిన ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు చిన నారాయణ రెడ్డి, పీఎండీ ప్రకాష్, ఏంపీహెచ్ఓ లలిత, ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, అశోక్, చంద్రశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రకళ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కులగణనపై బీసీ కుల సంఘాల సమావేశం

నవ తెలంగాణ -,మిర్యాలగూడ రూరల్

సమగ్ర కులగణన సర్వే నవంబర్ 6 నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమవుతున్న సందర్భంగా పట్టణంలోని అన్ని బీసీ కుల సంఘాలతో ఈ నెల30న ఉదయం 11 గంటలకు పట్టణంలోని ఎన్ఎస్పి గెస్ట్ హౌస్ లో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కుల గణన సర్వేలో భాగంగా నవంబర్ 4న నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం లకు వస్తున్నటువంటి బీసీ కమిషన్కు బీసీ సమస్యలపైన బీసీ కుల సంఘాలుగా విజ్ఞప్తి చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

చామల జైపాల్ రెడ్డి కుమారుని జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-శాలిగౌరారం

శాలిగౌరారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చామల జైపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా లో జిల్లా ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ హాజరై కేక్ కట్ చేసి జైపాల్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిటిసి నోముల జనార్దన్,గన్నపు రెడ్డి లక్ష్మా రెడ్డి,పుల్లూరి దేవేందర్,బొడ్డు లోడె సత్తయ్య,మొగుల్ల శ్రీనివాస్,కడారి అంజయ్య,కృష్ణ,బొడ్డు సోమలింగయ్య,సైదులు,కుర్ర లింగయ్య, గండమళ్ళ నాగష్, రంగు బిక్షం,అన్నెబోయిన అనిల్ తదితరులు పాల్గొన్నారు.



జూనియర్ అసిస్టెంట్‌కు వీడ్కోలు సన్మానం

నవతెలంగాన- చిట్యాల

చిట్యాల జిల్లా పరిషత్ పాఠశాల లో జూనియర్ అసిస్టెంట్ గా గత పది సంవత్సరాలుగా పనిచేసి మంగళవారం పదవి విరమణ చేసిన ఎం సత్తయ్య దంపతుల ను ఉపాధ్యాయులు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గోగికార్ మాధవి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సైదులు,ఉపాధ్యాయులు బి మధుమతి, సిహెచ్ శ్రీనివాస్, పద్మజ ,ఇందిర, కవిత, సైదులు, శైలజ ,మంజుల, శంకరయ్య, సాదిక్, జానకి తదితరు పాల్గొన్నారు.



క్రిభ్కో ఎరువుల కంపెనీలో సభ్యులుగా నంబూరి సూర్యం

నవతెలంగాణ-కోదాడ రూరల్

మండల పరిధిలోని కాపుగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము నుండి అధ్యక్షులు నంబూరి సూర్యం క్రిభ్కో ఎరువుల కంపెనీలో సభ్యులుగా ఎన్నికైనట్లు ఆయన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశము కల్పించిన రాష్ట్ర పౌరసరఫరాల, నీటి పారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి కి , శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డికి అలాగే ఈ ఎన్నికకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

దైద నాగరాజుకి సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ స్ఫూర్తి పురస్కారం

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

భారతదేశ స్వాతంత్ర సమరయోధుడు ప్రథమ ఉప ప్రధాని హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 149వ జయంతిని పురస్కరించుకొని త్యాగరాయ గాన సభ చిక్కడపల్లి హైదరాబాద్ లో సూర్యాపేట జిల్లాకు చెందిన సాంస్కృతిక సాహిత్య సామాజిక సేవా సంస్థలు హోప్ స్వచ్ఛంద సేవా సమితి, సింధు ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు దైద వెంకన్న ఆధ్వర్యంలో మంగళవారం దైద నాగరాజు కు సర్ధార్ వల్లభాయ్ పటేల్ జాతీయ స్ఫూర్తి పురస్కారం అవార్డు అందజేశారు.గత ఆరు సంవత్సరాలనుండి ఎన్నో సామాజిక సేవలు ప్రజలకు అందించిన నందుకు గాను అందజేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.